# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :గురువారం 24 ఏప్రిల్ 2025

DIGITAL EDITION


# జపాన్ పర్యటనతో రూ.12వేల కోట్ల పెట్టుబడులు



ప్రజా గొంతుక డెస్క్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ పర్యటన విజయవంతంగా ముగిసింది. ఈ నెల 16న జపాన్ వెళ్లిన సీఎం బృందం, వివిధ కంపెనీల ప్రతినిధులతో సమావేశమై తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా ఆహ్వానించింది.పర్యటన ఫలితంగా మొత్తం రూ. 12,062 కోట్ల పెట్టుబడులకు తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకోవడం గమనార్హం. సోమవారం ఉదయం ముఖ్యమంత్రి హైదరాబాద్ చేరుకున్నారు.శంషాబాద్ విమానాశ్రయానికి చేరిన సీఎం రేవంత్‌కు కాంగ్రెస్ నేతలు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ ఒప్పందాల ద్వారా రాష్ట్ర యువతకు భారీగా ఉద్యోగావకాశాలు ఏర్పడనున్నాయి. అధికారిక సమాచారం ప్రకారం, సుమారు 35,000 ఉద్యోగాలు ఈ పెట్టుబడుల ద్వారా వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా ఐటీ, పరిశ్రమల రంగాల్లో యువతకు గేట్లు తెరుచుకుంటాయన్న ఆశ కలుగుతోంది. అభివృద్ధిలో తెలంగాణను ముందుకు తీసుకెళ్లే దిశగా ఈ ఒప్పందాలను ప్రభుత్వం కీలకమైన అడుగుగా పేర్కొంది.

# పాకిస్థాన్‌తో సంబంధాలు క్లోజ్!

## సంచలన నిర్ణయం దిశగా ప్రధాని మోదీ..



ప్రజా గొంతుక డెస్క్

కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి తరువాత కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. పాకిస్థాన్ తో దౌత్య సంబంధాలను పూర్తిగా తెంచుకున్నట్లుగా వెల్లడించింది.విషయాన్ని కేంద్ర విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మీడియాకు వెల్లడించారు. 28 మందిని బలిగొన్న పహల్గామ్ ఉగ్రవాద దాడికి సంబంధించి న్యూఢిల్లీలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నివాసంలో బుధవారం భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశం అయింది. అనంతరం సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆయన మీడియాకు తెలిపారు.పాక్ పౌరులు, పర్యటకులు ఎవరైనా ఇండియాలో ఉంటే వారం రోజుల్లో వారి దేశానికి వెళ్లాలని అట్టారి ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్ట్ ను వెంటనే నిలిపివేస్తున్నట్లుగా కేంద్రం తెలిపింది. పాక్ పౌరులను ఇండియాలోకి అనుమతించేది లేదని స్పష్టం చేసింది. అంతేకాకుండా ఇండస్ వాటర్ ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్లుగా, 1960 సింధు జలాల ఒప్పందం తక్షణమే నిలిపివేయబడుతుందని తెలిపింది. వీసా మినహాయింపు పథకం వీసాల కింద పాకిస్తానీ పౌరులు భారత్ లో ప్రయాణించడానికి అనుమతించబడరు.

# తొలిసారిగా 600కు 600 మార్కులు

ప్రజా గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పదో తరగతి ఫలితాలు విడుదల అయ్యాయి. అయితే, గతంలో ఎన్నడూ లేనంతగా ఈసారి ఉత్తీర్ణత శాతం నమోదైంది. కాగా, ఇవాళ విడుదలై టెన్త్ ఎగ్జామ్ ఫలితాల్లోవిద్యార్థినిసంచలనంసృష్టించింది.కాకినాడకు చెందిన నేహాంజని అనే స్టూడెంట్ ఏకంగా 600 మార్కులకు గానూ 600 స్కోర్ సాధించింది. రాష్ట్ర చరిత్రలో 100 శాతం మార్కులు సాధించిన తొలి విద్యార్థినిగా ఈ విద్యార్థి నయా రికార్డ్ సృష్టించింది.

| | |
|---|---|
| Hall Ticket Number | 2507103274 |
| Name | YALLA NEHANJANI |
| Result | FIRST DIVISION |
| Grand Total | 600 |
| PH - Description | |
| PH - Code | |
| District | KAKINADA |
| Destrict Code | 07 |

| Subject | FLAG | MARKS | RESULT |
|---|---|---|---|
| Language I | | 100 | P |
| Language II | | 100 | P |
| Language III | | 100 | P |
| Maths | | 100 | P |
| Science | | 100 | P |
| Social | | 100 | P |
| Optional Language | | | |



# కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతలు ప్రచారం..



ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్ లో పరిశీలకుల సమావేశం ముగిసింది. జిల్లాకు ఇద్దరు పరిశీలకుల కేటాయించారు. మండల అధ్యక్షుల ఎంపికకు ఐదుగురి పేర్లు..బ్లాకు కాంగ్రెస్ కి ముగ్గురు పేర్లు పీసీసీకి ఇవ్వాలి.. 70 మంది పరిశీలకులకు ఆహ్వానం పంపించాలని ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ తెలిపింది. ఈ సమావేశానికి ఆలస్యంగా వచ్చిన వాళ్ళను పరిశీలకులుగా పీసీసీ తొలగించింది. మీటింగ్ కి రాని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో పాటు మరో ఐదుగురు నేతలు.. పరిశీలకుల నుంచి వీళ్ళను తొలగించాలని మీనాక్షి నటరాజన్ ఆదేశాలు జారీ చేసింది. ఇక, 2017 నుంచి పార్టీలో ఉన్న వాళ్ళనే కమిటీలో ఉండాలని తెలిపింది. అలాగే, మహిళల ప్రాతినిధ్యం పెంచుకోవాలి.. ఏప్రిల్ 25 నుంచి 30వ తేదీ వరకు జిల్లా స్థాయి సమావేశాలు జరగనున్నాయని ప్రకటించింది.ఈ దేశంలోనే మొదటి సరిగా తెలంగాణలో కుల ఘణన చేసి 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మక నిర్ణయం అన్నారు. అలాగే, దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.. అయితే, దేశంలో మోడీ సర్కార్, గత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మన ప్రభుత్వం చేపట్టింది.. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అని మీనాక్షి నజరాజన్ పేర్కొన్నారు.

# ముగిసిన ఎన్నికల పోలింగ్...




ప్రజా గొంతుక డెస్క్ స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ ఎన్నికల్లో మొత్తం 88 ఓట్లు పోల్ అయ్యాయి. పోలింగ్ ముగిసే సమయానికి 78.57 శాతం పోలింగ్ నమోదైంది.ఎన్నికల్లో మొత్తం 66 మంది కార్పొరేటర్లు, 22 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ పోలింగ్‌ను బీఆర్ఎస్ బహిష్కరించడంతో మిగిలిన కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం కార్పొరేటర్లు, అఫీషియో సభ్యులు పాల్గొన్నారు. ఈ నెల 25న జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతుంది. ఈ ఎన్నికలో మొత్తం 112 మంది ఓటర్లు ఉండగా 81 మంది కార్పొరేటర్లు, 31 మంది ఎక్స్ అఫిషియో సభ్యులు ఉన్నారు. బీజేపీ అభ్యర్థిగా డాక్టర్ గౌతంరావు, ఎంఐఎం అభ్యర్థి మీర్జా రియాజ్ ఉల్ హాసన్ పోటీలో ఉన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీకి దూరంగా ఉన్నాయి.

# చంచల్‌గూడ జైలుకు అఘోరి



ప్రజా గొంతుక డెస్క్ ఘోరీని అరెస్ట్ చేసిన మోకిల పోలీసులు చేవెళ్ల ఆసుపత్రిలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. మోకిలా పోలీసులు పక్కా ప్రణాళికతో ఉత్తర ప్రదేశ్ మధ్యప్రదేశ్ బార్డర్ లో మంగళవారం మధ్యాహ్నం అదుపులోకి తీసుకొని బుధవారం నార్సింగి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు.అఘోరీ ని నార్సింగ్ పోలీస్ స్టేషన్ లో ఏసీపీ రమణ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం రెండు గంటల పాటు విచారించారు.విచారణ అనంతరం పోలీసులు చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు.చేవెళ్ల ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం పోలీసులు చేవెళ్ల కోర్టు లో న్యాయమూర్తి ఎదుట అఘోరీని హాజరుపరిచారు. న్యాయమూర్తి అగోరిని 14 రోజుల పాటు రిమాండ్ విధిస్తూ తీర్పు ఇచ్చారు. దీంతో పోలీసులు సంగారెడ్డి జిల్లా కంది సబ్ జైలుకు తరలించారు

# వేసవి కాలంలో తలెత్తే సమస్యలపై అవగాహన

**ప్రజా గొంతుక న్యూస్//చౌటుప్పల్**




తంగడపల్లి ప్రాదమిక ఆరోగ్యకేంద్రములో ఇందా కాలంలో తలెత్తే హీట్ స్ట్రోక్ సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రూపొందించిన వాల్ పోస్టర్‌ను మండల వైద్య అధికారి డాక్టర్ కాటం రాజు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ప్రజలకు హీట్ స్ట్రోక్ యొక్క ప్రమాదాలు, లక్షణాలు మరియు నిరోధక చర్యల గురించి డాక్టర్ కాటం రాజు వివరించారు. తగిన జాగ్రత్తలు పాటించి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.ఎండాకాలం జాగ్రత్తలు ఎండాకాలంలో దాహం, నీరసం, వేడిగాలులు, డీహైడ్రేషన్ వంటి సమస్యలు ఎక్కువగా ఉంటాయి.ఈ సమయంలో శరీర ఉష్ణోగ్రత పెరిగి అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశముంది. సరైన జాగ్రత్తలు తీసుకుంటే ఈ సీజన్‌ను ఆరోగ్యంగా తట్టుకోవచ్చు.ఇప్పుడు 15 ముఖ్యమైన ఎండాకాల జాగ్రత్తలను పరిశీలిద్దాం.ఎక్కువగా నీరు త్రాగండి

రోజుకు కనీసం 3 లీటర్ల నీరు తాగాలి.శరీరంలో నీటి సమతుల్యం నిలబెట్టడానికి ఇది అవసరం.చిలిపి నీరు, కొబ్బరి నీరు,బుట్టల బియ్యం నీళ్లు మంచివి.డీహైడ్రేషన్ నివారించడంలో ఇది కీలకం. గొంతు ఎండకుండా ఉండేందుకు తరచూ తాగాలి.

2. పొడవుగా ఎండలో ఉండకండి

ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల వరకు వేడి ఎక్కువగా ఉంటుంది. ఈ సమయంలో బయటకు వెళ్లకూడదు ఎండల వల్ల హీట్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంది. అత్యవసరమైతే చాప, టోపీ, కళ్లద్దాలు వాడాలి. ఛాయలో నడవడం మంచిది.

3.లైట్ మరియు కాటన్ దుస్తులు వేసుకోండి

పొడి గాలి ద్వారా శరీర ఉష్ణోగ్రత పెరగకుండా ఉండేందుకు కాటన్ దుస్తులు ఉపయోగపడతాయి.ఇవి శరీరానికి హితమైనవిగా ఉంటాయి.బహుళ రంగు లేదా గాఢమైన దుస్తులు వేడి ఎక్కువగా ఇస్తాయి.తెలుపు లేదా లైట్ కలర్స్ ఉత్తమం. ఇది చల్లదనం కలిగిస్తుంది.

4 చల్లదనాన్ని ఇచ్చే ఆహారం తీసుకోండి

వెల్లుల్లి, పెరుగు, తాటి ముంజలు,పుచ్చకాయలు వంటి పదార్థాలు శరీరాన్ని చల్లగా ఉంచుతాయి.వీటిలో నీరు అధికంగా ఉండడం వల్ల వేడి తగ్గుతుంది.బాహ్య ఉష్ణోగ్రతల ప్రభావాన్ని తగ్గించేందుకు సహాయపడతాయి.రోజు ఆహారంలో ఇవి ఉండేలా మసాలా చూసుకోవాలి.

5 మసాల మరియు జంక్ ఫుడ్ మానేయండి.

వేడి కాలంలో ఎక్కుమసాలా వంటకాలు,చిప్స్,ఫ్రైటెంస్ తినడం వల్ల జీర్ణక్రియ మందగిస్తుంది.ఇవి శరీర ఉష్ణోగ్రతను పెంచుతాయి.పెట్టుబడి మరియు లేత పదార్థాలను మాత్రమే తీసుకోవాలి. పెరుగు అన్నం, పల్స్ సూప్ వంటి వాటిని ప్రిఫర్ చేయాలి.

6.సన్ స్క్రీన్ ఉపయోగించండి

వేడికిరణాల ప్రభావం నుంచి చర్మాన్ని కాపాడటానికి సన్‌స్క్రీన్ అవసరం.కనీసం ఎస్ పి ఎఫ 30 కలిగినది వాడాలి. వీటిని బయటకు వెళ్లేముందు 30 నిమిషాల ముందు అప్లై చేయాలి. చర్మాన్ని రక్షించడం వల్ల అలర్జీలు, టాన్ తప్పుతుంది.

7. ఆహారాన్ని మానవద్దు

ఎండాకాలంలో ఆకలిలేకపోవడం సాధారణం అయినా, సమయానికి ఆహారం తినాలి.బాడీలో ఎనర్జీ తగ్గకుండా ఉండేందుకు ఇది అవసరం.ప్రోటీన్, మినరల్స్, కర్బోహైడ్రేట్లు ఉన్న ఆహారం తీసుకోవాలి.బలహీనత, నీరసం నుండి కాపాడుతుంది.

8.తగిన విశ్రాంతి తీసుకోండి

వేడి అధికంగా ఉండే సమయంలో శరీరానికి విశ్రాంతి అవసరం.సుమారు 15%-%30 నిమిషాలు మధ్యాహ్నం విశ్రాంతి తీసుకుంటే శరీరం చల్లబడి మళ్లీ శక్తిగా మారుతుంది. తలతిరుగు, నీరసం తగ్గుతుంది.ఒత్తిడిని తగ్గించడంలో కూడా ఇది ఉపయుక్తం.

9. ఎక్కువ శారీరక శ్రమ వద్దు

వేడి కాలంలో హార్డ్ ఫిజికల్ వర్క్ చేయడం వల్ల శరీరం త్వరగా అలసిపోతుంది. ప్యారాసిటమోల్ వంటి మందులు తీసుకునే వారికి ఇది మరింత ప్రమాదకరం. వేడి సమయంలో అధిక శ్రమ చేయకుండా ఉండాలి. పని-విశ్రాంతి మధ్య సమతుల్యత అవసరం.

10.ఇంటి చుట్టూ చల్లదనం ఉంచండి

ఇంట్లో గాలివేడి తగ్గించేందుకు కర్టెన్లు వాడాలి.తడి గుడ్డలు తలుపులపై ఉంచితే చల్లదనం పెరుగుతుంది.నాన్నినట్టగా నేలతో పాటు గోడలు కూడా చల్లబెడతాయి.పెద్దవాళ్లకు ఇది మరింత అవసరం.

11. రోజు రెండు సార్లు స్నానం చేయండి

ఒకసారి ఉదయం, ఒకసారి సాయంత్రం స్నానం చేస్తే శరీర వేడి తగ్గుతుంది.శరీరంలోని మురికి, చమురు పోయి చల్లదనం వస్తుందివాసనతో పాటు ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది.తాజాదనాన్ని కలిగిస్తుంది.

12.పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలి

వీరి శరీరం వేడి తట్టుకోలేరు. వాళ్ళను బయట పంపేటప్పుడు టోపీ, నీరు, చల్లదనపు పదార్థాలు ఇవ్వాలి.రూములో వాతావరణం చల్లగా ఉండేలా చూడాలి.వేడి వల్ల వేగంగా డీహైడ్రేషన్ జరుగుతుంది.

13.సహజ చల్లదన పద్ధతులు

కావటం, తాటి ముంజలు, బుట్టల బియ్యం నీళ్లు సహజ శరీర చల్లదనాన్ని ఇస్తాయి. వీటిని తరచూ వాడడం వల్ల శరీరం వేడి తగ్గుతుంది. బయట నుంచి వచ్చిన వెంటనే చల్లటి నీటితో ముఖం కడుక్కోవాలి.ఇది ఫ్రెష్‌గా ఫీలవడానికి సహాయపడుతుంది.

14.కాఫీ, మద్యం తగ్గించండి

ఇవి డీహైడ్రేషన్‌కు దారి తీస్తాయి.శరీరంలోని నీటి శాతం తగ్గించడంతో నీరసం, తలనొప్పి వస్తాయి.బదులుగా నిమ్మకాయ, బుట్టల బియ్యం నీళ్లు తాగాలి.ఇవి శరీరాన్ని చల్లబెడతాయి.

15.హీట్ స్ట్రోక్ లక్షణాలు గమనించండి

తల తిరగడం, అధిక ఒళ్ళు వేడి, విరేచనం, బలహీనత కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి.వెయిట్ లాస్, చర్మం ఎర్రగా మారడం కనిపిస్తే అలసత్వం వద్దు.ఇది ప్రమాదకరమైన పరిస్థితి కావచ్చు.ఆరోగ్య సూచనలు పాటించడం తప్పనిసరి.

ముగింపు ఎండాకాలం అనేది ఆరోగ్యపరంగా సవాలుతో కూడిన కాలం.సరైన జాగ్రత్తలు తీసుకుంటే మనం ఈ వేడి కాలాన్ని సురక్షితంగా, ఆరోగ్యంగా ఎదుర్కోవచ్చు. తగిన ఆహారం,నీరు,విశ్రాంతి మరియు చల్లదనపూరిత జీవనశైలితో ఈ కాలాన్ని ఆనందంగా గడపవచ్చు. వృద్ధులు, పిల్లలు, గర్భిణీలు మరింత శ్రద్ధ వహించాలి. ఈ కార్యక్రమం లో స్టాఫ్ నర్స్ ఖలీల్, ఫార్మసిస్ట్ ఉమారాణి, ప్రజలు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన మెదక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిల్లా శంకర్

ప్రజాగొంతుక (మెదక్ ఏప్రిల్ 22)

ధాన్యం కొనుగోలు కేంద్రం ను మెదక్ మండలం పరిధిలోని పేరూరు గ్రామంలో బుధవారం రోజున మెదక్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కిల్లా శంకర్ ప్రారంభించారు,అనంతరం కీల శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి గింజ కొంటుందని అన్నారు, ఈ కార్యక్రమంలో, ఏపీఎం ఇందిరా, సీసీ మహాలక్ష్మి సీసీ శ్రీనివాస్, గ్రామ మహిళ సమాఖ్య అధ్యక్షురాలు జి గంగమని ఉపాధ్యక్షులు ఎం అనూష, సీఏ సుజాత పేరూరు గ్రామ రైతులు,శేకయ్య సాయిలు యాదగిరి మల్లేశం నర్సింలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

గండీడ్ ఏప్రిల్ 23 ప్రజా గొంతుక న్యూస్



మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంలోని చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (పి టి ఎం) నిర్వహించి ప్రోగ్రెస్ కార్డ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి, ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, కె.మల్లేష్, కె.వెంకటయ్య,కె.సికిందర్,కె.తుకారం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అమాయకులపై ఉగ్రవాదుల కాల్పులు క్షమించరాని నేరం

పహల్గాంలోని కాల్పుల ఘటనపై తీవ్ర ఆవేదన ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



జమ్మూ కశ్మీర్ పహల్గాంలోని బైసరన్ మైదాన ప్రాంతంలో మంగళవారం ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన ఘటనపై ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇది క్షమించారని నేరమని ఆయన పేర్కొన్నారు. అమాయక భారత పర్యటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను వెంటనే సైనికులు పట్టుకొని ప్రజలు చూస్తుండగానే బహిరంగ ప్రదేశాల్లో ఉరితీసి చంపాలని ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ డిమాండ్ చేశారు. భారతదేశంలో ఎంతో శాంతిని సర్వమత సౌభ్రాతృత్వాన్ని ప్రదర్శిస్తుంటే కొన్ని విదేశీ శక్తులు భారత్ పై పగతో రాజకీయంగా ఏం చేయలేక ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుండడం సిగ్గుచేటని అన్నారు. ఇలాంటి ఘటనలతో భారత్ ఆత్మస్థైర్యం దెబ్బ తీయలేరని ప్రతి పౌరుడు పంజా బిగించి ఉగ్రవాదుల భరతం పట్టేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. రక్తపాతంతో రాజకీయాలను శాసించలేరని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భారత్ లో ఉగ్రవాదుల పొరపాటును వెంటనే నిర్మూలించాలని ఉగ్రవాదులను గుర్తించి వారిని ఏరి పారేయాలని సూచించారు. భారత్ ఎంతో సమయంతో ప్రపంచంలోని ఒక గొప్ప శాంతి దేశంగా వర్ధిల్లుతుందని దీనిని దెబ్బతీయాలని కొన్ని దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నయని ఇలాంటి వారి ఆటలు కొనసాగనివ్వవద్దని పేర్కొన్నారు. ఉగ్రవాదుల చేతిలో హతమైన భారత ప్రజలు పర్యటకులు ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## ప్రజా ప్రభుత్వంలోనే విదేశీ పెట్టుబడులకు పెద్దపీట

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారీ కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం పలు ఆహ్వానాలు,వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ....కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కృషి చేస్తానన్నారు..తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగాన్ని ప్రారదోలడమే మన ముఖ్యమంత్రి ముఖ్యలక్ష్యం అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ల సారథ్యంలో మన రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయ్ అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, సంక్షేమ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లతోనే ఇంటికి పరిపూర్ణత వస్తుంది


జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మన ఇంట్లో పుట్టిన ఆడపిల్లలను, మగ పిల్లలతో సమానంగా చూడాలి.మధిర మండలం దెందుకూరు గ్రామంలో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ అందించి, శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ప్రేమానురాగాలకు ప్రతీకైన అమ్మాయి పుడితే ఇంటికి పరిపూర్ణత వస్తుందని జిల్లా కలెక్టర్ . ముజ్మిల్ ఖాన్అన్నారు.ఆడపిల్లలు, జన్మించిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని, ఆడపిల్ల పుట్టడం అదృష్టమని తెలుపుతూ జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ రూపొందించి ప్రతి బుధవారం జిల్లా మండల వ్యాప్తంగామరియు జిల్లా అధికార్లచే నిర్వహించే మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా దెందుకూరు గ్రామంలోని షేక్ సుహానా షమీర్ దంపతులకు 29 మార్చి 2025న రెండవ ఆడపిల్ల జన్మించిన విషయం తెలిసి,వారి ఇంటికి బుధవారం నాడు జిల్లా కలెక్టర్ వెళ్లి పాప తల్లిదండ్రులతో పాటు కుటుంబ సభ్యులను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్ సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన ఆలోచనల్లో మార్పు వస్తే ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకు, మగ పిల్లలతో సమానంగా చూడడం జరుగుతుందని అన్నారు. ఆడపిల్లలకు మంచి విద్య, వారి అభివృద్ధికి ప్రోత్సాహం అందజేయాలని తెలిపారు.ఆడపిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి వారి భావాలకు గౌరవం ఇస్తూ కుటుంబ సభ్యులు తోడుగా నిలువాలని అన్నారు.స్త్రీ, పురుషుల మధ్య వ్యత్యాసం సమాజంలో తొలగించాలని, సమాజంలో ఆడపిల్ల ఆవశ్యకత ఏలాంటిదో కలెక్టర్ వివరించారు.జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి ఆతల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి స్పూర్తి తల్లిదండ్రులకు, కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు అందిస్తున్నామని తెలిపారు.ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆడపిల్లల తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి జిల్లా అధికారులు స్వీట్ బాక్స్, సర్టిఫికేట్ అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమ%శీ%లో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి బిందు సిడిపిఓ బాల త్రిపుర సుందరి. డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ సమ్రిన్ తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు మండల అభివృద్ధి అధికారి బి వెంకటేశ్వర్లు మండల పంచాయతీ అధికారి టివి ఎల్ ఎన్ శాస్త్రి పిహెచ్ డాక్టర్ పృథ్వి నాయక్ వడ్లమూడి వెంకటేశ్వర్లు గ్రామ కార్యదర్శి బండి నాగేంద్రబాబు మరియు సూపర్వైజర్ టి సుజాత కుమారి జ్యోతి కుమారి పి అన్నపూర్ణ సత్యవతి అంగన్వాడి టీచర్లు నున్న విజయలక్ష్మి పగిడిపల్లి సావిత్రి కృపమ్మ గ్రామ దీపిక ముప్పసాని మల్లేశ్వరి పంచాయతీ సిబ్బంది దోర్నాల కృష్ణ కొలకలూరు మణెమ్మ పగిడిపల్లి అరుణ దొంగర శ్రీను మరియు వివిధ శాఖలకు సంబంధించినఅధికారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మధిర మున్సిపాలిటీలో కలుషితంగా సరఫరా అవుతున్న త్రాగు నీరు..


ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



ముఖ్యంగా ఎస్సీ కాలనీవాసులు గత కొన్ని రోజుల నుండి అధికారులకు మొర పెడుతున్న పట్టించుకోని వైనంకలుషితమైన నీటిని తాగడంతో పలు వ్యాధుల బారిన పడుతున్న ఎస్సీ కాలనీవాసులు.అధికారులు స్పందించి వెంటనే త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్న ప్రజలు.మధిర మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో త్రాగునీరు కలుషితం అవుతుంది. మినరల్ వాటర్ ప్లాంట్ల నుండి కెమికల్ కలిపిన నీటిని కొని త్రాగలేక మున్సిపాలిటీ పంపుల ద్వారా వచ్చిన మంచినీటిని మధిర ఎస్సీ కాలనీ ప్రజలు త్రాగుతున్న నేపథ్యంలో నిత్యం కలుషితంగా మున్సిపాలిటీ పంపుల వచ్చే నీటిని త్రాగి ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని అధికారులకు తెలియజేసిన కూడా నిమ్మకు నీరెత్తినట్లుగానే వ్యవహరిస్తున్న తీరుకు విసుకు చెందుతున్న ప్రజలు..మధిర మున్సిపాలిటీ అధికారులు కనీస ప్రమాణాలను పాటించని మినరల్ వాటర్ ప్లాంట్లను ప్రోత్సహిస్తున్నారా? ఎందుకు నిత్యం ఏదో ఒక ప్రాంతంలో త్రాగునీరు కలుషితం అవుతుంది. పాలకమండలి లేకపోవడంతో అధికారుల ఇష్టాను రాజ్యంగా మున్సిపాలిటీలో వ్యవహరిస్తున్న తీరుకు ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు.

# భౌతికకాయానికి నివాళలుఅర్పించిన...

మల్దకల్ మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు డి. శేఖర్ నాయుడు, గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (ప్రజా గొంతుక):



గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం మద్దెల బండ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ సాయన్నఅనారోగ్యంతో మృతి చెందారు.వెంటనే విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపి,అంత్యక్రియలలో ఖర్చులకు నిమిత్తం గ్రామానికి చెందిన మనోహర్ నాయుడు,శేఖర్ నాయుడు ఆర్థిక సహాయం అందించారు .వీరి వెంట,మాజీ సర్పంచ్ తిమ్మప్ప,ఈరన్న,నర్సింహు లు,దూగన్న,నాగన్న,రంగన్న, కిష్టన్న లు తదితరులు ఉన్నారు.



# ఇందిరమ్మ ఇల్లు రాలేదని కాంగ్రెస్ పార్టీ మాజీ వైస్ ఎంపీపీ ఆత్మహత్య ప్రయత్నం..

డిప్యూటీ సీఎం నియోజవర్గంలో ఘటన

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపై సొంత పార్టీ నేతలే తీవ్ర అసంతృప్తి బోనకల్ గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ వైస్ ఎంపీపీ గుగులోత్ రమేష్ ఏడేళ్లగా కిరాయి ఇంట్లో నివాసం ఉంటున్నారు. ఇల్లు జాబితాలో తన పేరు లేకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడ్డారు. అనంతరం రమేష్ పంచాయతీ కార్యాలయం వద్ద గోడు వెళ్ళబోసుకున్నాడు. తను కాంగ్రెస్ నాయకుడిని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఇందిరమ్మ ఇల్లు వస్తుందని ఆశపడ్డానని చెప్పారు. అధికారులు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా తనకు ఇల్లు మంజూరు కాలేదని వాపోయాడు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఆత్మహత్య ప్రయత్నానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. సోమవారం ఈ ఘటన చోటుచేసుకుంది.

# శ్రీ శ్రీ శ్రీ అహోబిల మఠం 27వ పీఠాధిపతుల బృందావనం లో...

దేవాలయ ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (ప్రజా గొంతుక ):



గద్వాల జిల్లా కేంద్రంలోని నది అగ్రహారం సమీపంలో శ్రీ అహోబిల మఠం 27వ పీఠాధిపతుల బృందావనం దేవాలయం ప్రహరీ గోడ నిర్మాణానికి ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించడం జరిగినది.అనంతర దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను పొందడం జరిగింది వేద బ్రాహ్మణులు ఎమ్మెల్యే శాలువా కప్పి పూలమాలవేసి అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది.దేవాలయ అభివృద్ధికి నా వంతు సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారుఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, మాజీ సర్పంచ్ రఘువర్ధన్ రెడ్డి, నాయకులు ఆంజనేయులు, సవారన్న బాలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి ఆర్ఆర్ చట్టంతో భూ సమస్యల శాశ్వత పరిష్కారం

జిల్లా కలెక్టర్ ముంజ్మల్ ఖాన్....

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




కొత్త ఆర్డీఆర్ చట్టంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రైతుల నుండి వినతలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ ప్రభుత్వం అమలు చేయనున్న భూ భారతి కొత్త ఆర్డీఆర్ చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మధిర స్థానిక కప్ కాంప్లెక్స్ కళ్యాణమండపం నందు భూ భారతి కొత్త ఆర్డీఓఆర్ చట్టంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ఆర్డీవో నరసింహారావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు భూ భారతి చట్టంతో పరిష్కారం అవుతాయన్నారు. భూమి ఎక్కడ కొలతలు అధునాతన జిపిఎస్ ప్రక్రియ తో మరొకసారి సర్వే చేపట్టి కొలతలు, హద్దులు శాశ్వతంగా నిర్ణయించడం ఆ తర్వాత యాజమాన్యం నిర్ధారించడం చేపట్టడం జరుగుతుందన్నారు. కొనుగోలు రిజిస్ట్రేషన్ ద్వారా అయితే తహసీల్దార్ కార్యాలయంలోనే ప్రక్రియ పూర్తవుతుందనిరిజిస్ట్రేషన్ కానప్పుడు విచారణచేపట్టడంజరుగుతుందని తెలిపారు. సాదా బైనామాదరఖాస్తులకు విచారణ చేసి సంబంధితఅందరికి నోటీసులు జారీచేసే, ఆ తదుపరినిర్ణయం తీసుకుంటారని అన్నారు.వారసత్వం ద్వారా భూమి ఉంటే కుటుంబ సభ్యులందరు ఒప్పుకుంటే ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. 12 సంవత్సరాలుగా పొజిషన్లో ఉండి, సమగ్ర విచారణ చేపట్టి నిజంగా పేదవారైతే పట్టాలు ఇస్తామని కలెక్టర్ తెలిపారు. అటవీ భూములకు సంబంధించి జాయింట్ సర్వే చేపట్టి సమస్యల పరిష్కారం చేస్తామన్నారు. నిషేధిత భూముల విషయంలో స్థలం, విస్తీర్ణం, పట్టా అన్ని ఉంటే చర్యలు తీసుకుంటామని అన్నారు. కోర్టులకు దరఖాస్తు చేసుకోవడానికి న్యాయ సహాయం పొందడానికి చర్యలు చేపడతామన్నారు. భూ సమస్యల దరఖాస్తులు చేసేప్పుడు తప్పులు చేస్తున్నట్లు, వీటిని నివారించడానికి దరఖాస్తుదారునికి సహాయం కొరకు కలెక్టరేట్ లో సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఆర్డీవో మండల తహసీల్దార్ కార్యాలయాల్లో సహాయక కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ అన్నారు. రాష్ట్రం భారతి తుల అంతటికీ ఒకేలా కాకుండా విభిన్న ప్రాంతాలకు వేర్వేరు సమస్యలు వుంటాయని కలెక్టర్ అన్నారు. అవగాహన సదస్సులో రైతులు ఇచ్చే ప్రతి సూచన, సలహాలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. రైతులు,భూ యజమానులు సంతోషంగా ఉండేలా ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తుందని కౌలు కౌలు రైతుల విషయంలో ప్రభుత్వం నుండి వచ్చే ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. భూ భారతి కొత్త ఆర్డీఆర్ చట్టంలో రెండంచెల అప్పీలు వ్యవస్థ ఉందన్నారు. ఆర్డీవో నిర్ణయాన్ని, కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయాన్ని ల్యాండ్ ట్రిబ్యునల్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చున్నారు. 2020 ధరణి రికార్డు ప్రామాణికంగా తీసుకోనున్నట్లు, ఆ తర్వాత ఎప్పటికప్పుడు రికార్డు ను మార్పుల కనుగుణంగా అప్ డేట్ చేయనున్నట్లు తెలిపారు. రికార్డులో ఉన్న తప్పులకు, సమస్యలకు సవరణలకై, చట్టం వచ్చిన సంవత్సరం లోపు అనగా 13 ఏప్రిల్, 2026 లోపు దరఖాస్తు చేసుకోవా ల్సి ఉంటుందన్నారు. దరఖాస్తులకు విచారణ జరిపి 60 రోజుల్లో ఉత్తర్వులు ఇస్తారన్నారు. అన్ని సమస్యలపై సివిల్ కోర్టులకు వెళ్లకుండా, రెవెన్యూ కోర్టులలో పరిష్కారం కై చట్టంలో అవకాశముం దన్నారు. ఆబాది, నాన్ అగ్రికల్చర్ భూములకు ప్రత్యేక పోర్టల్ ఉంటుంద న్నారు. గత చట్టానికి భిన్నంగా మెరుగైన చట్టం అని అన్నారు. కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి.నర్సింహారావు భూ భారతి-కొత్త ఆర్ఆర్ చట్టం గురించి చట్టంలోని కీలక అంశాలు, రికార్డుల సవరణలు రిజిస్ట్రేషన్ ప్రక్రియ, సాదా బైనామా క్రమబద్ధీకరణ, మ్యుటేషన్, భూదార్ కార్డు, గ్రామ రెవెన్యూ రికార్డు/ఖాతాలు, సమర్థ అధికారి అప్పీల్ వ్యవస్థ, సేవల వివరణ పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. రైతుల సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మండల తహసీల్దార్ రాంబాబు కుమార్, ఏ డి ఏ విజయ్ చంద్ర మండల వ్యవసాయ అధికారి సాయి దీక్షితులు, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ ,మధిర ఏఎంసీ చైర్మన్ నరసింహారావు అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ ర్యాంక్ సాధించిన గిరిజన కుసుమం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: ఏప్రిల్ :23



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం పెద్దవూర మండలం పాల్తితండాకు చెందిన పాల్తి శంకర్ నాయక్,సరోజ దంపతుల కుమార్తె పాల్తి స్రవంతి మంగళవారం విడుదల చేసిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో 460/470 మార్కులతో ఎంపీసీ విభాగంలో స్టేట్ ర్యాంక్ సాధించింది.మారుమూల తండాలో పుట్టి న్యూ శ్రీ చైతన్య జూనియర్ కళాశాల హైదరాబాదులో చదువుతూ

పట్టుదలతో స్టేట్ ర్యాంక్ సాధించిన చిన్నారికి కుటుంబ సభ్యులు,బంధువులు,గ్రామస్తులు అభినందనలు తెలిపారు.



# ఇంటర్ విద్యార్థులను అభినందించిన సొంటి రెడ్డి పున్నారెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్లో నిన్నటి ఇంటర్ ఫలితాలలో విద్యార్థులు తమ సత్తా చాటారు.వీరిలో కె. అవినాష్ 468/470,సి హెచ్ మధుమిత 466/47,ఎల్. నీతు 492/ 500, మార్కులు సాధించి విజయ దుందుభి మోగించారు.మంచి మార్కులు సాధించిన ప్రతిభ కనబర్చిన విద్యార్థులను రాష్ట్ర టి పి సి సి ప్రధాన కార్యదర్శి,ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి విద్యార్థులను అభినందించి అనేకమంది విద్యార్థులకు ఆదర్శంగా నిలువాలని కొనియాడారు.ఈ సందర్భంగా తల్లి తండ్రుల యొక్క శ్రమను అభినంధించి విద్యార్థులను ఘనంగా సత్కరించారు.

# బిజ్జారం గ్రామానికి చెందిన విద్యార్థి మట్టిలో మాణిక్యం...

.ఇంటర్మీడియట్ ఫలితాలలో 900/1000 మార్కులతో...-మెరిసిన బిజ్వారం ఆణిముత్యం ఎస్.స్టీవెన్ భరత్,భవిష్యత్తులో ఐఏఎస్ గా స్థిరపడి - పేద ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం.జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 ( ప్రజా గొంతుక ).



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్వారం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన "క్రీ"శే"చెదుర బావి ఎస్.భీమన్న నర్సమ్మ కుమారుడు ఎస్.గోవింద్ ఎస్.శంకరమ్మ దంపతుల ముద్దుల తనయుడు ఎస్ స్టీవెన్ భరత్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెలువడించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో బైపీసీ గ్రూప్ నందు 900/1000 మార్కులు సాధించాడు.ఈ సందర్భంగా బిజ్వారం గ్రామ ప్రజలు,కుటుంబ సభ్యులు,స్టీవెన్ భరత్ కుమార్ అన్న ఎస్.తిరుమలేష్ హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ సందర్భంగా ఎస్.స్టీవెన్ భరత్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ...భవిష్యత్తులో ఐఏఎస్ గా స్థిరపడి పేద ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యమని అన్నారు.

# బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్పొందిఉచితవిద్యద్వారాలబ్ధిపొందాలని

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 23 కొండమల్లేపల్లి.



కొండమల్లేపల్లి మండల విద్యాధికారి ఆర్ నాగేశ్వరావు గారు కోరారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమల్లేపల్లి విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో నల్లగొండ జిల్లా స్థాయిలో జరిగిన అన్ని ప్రతిభా పోటీలలో ప్రథమ స్థానంలో జిల్లా స్థాయిలో నిలవడం జరిగింది. కావున తల్లిదండ్రులు కచ్చితంగా మా పాఠశాలలో చేర్పించి పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి పట్టణంలో బడిబాట కార్యక్రమం నిర్వహించి తల్లిదండ్రులను కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు మల్లెలజనార్దన్ రెడ్డి,కట్టెబోయిన శ్రీనివాసులు, జాన్ నాయక్, శ్రీనివాస చారి శివ ప్రసాద్ రెడ్డి,సరస్వతి, నీరజ, శ్రీదేవి, నాగార్జున, బాలాజీ, బాబు, మధు,సైదులు,గణేష్, శ్రీధర్,ఆంజనేయులు,వెంకట్,పద్మ ప్రియ, శోభ రాణి, శ్రీను నాయక్, అశోక్ కుమార్, నజీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (ప్రజా గొంతుక):




స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు నేడు మెగా పేరేంట్ టీచర్ మీటింగ్ ( తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం) ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో 2024 25 విద్య సంవత్సరానికి ముగింపు పలుకు తూ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థు లకు ప్రోగ్రెస్ కార్డ్ (ధ్రువపత్రాలను) అందజేయమైనది. ఇట్టి సమావే శంలో ఈ విద్యా సంవత్సరంలో ఫలితాల యందు ప్రతి తరగతిలో మొదటి ,రెండవ స్థానాల్లో నిలిచిన మరియు హాజరు శాతంలో మొదటి రెండవ స్థానాల్లో నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు శాలువా మరియు మెమొంటో లతో సన్మానం చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాఠశాల యొక్క ప్రత్యేకతలను తెలియజేస్తూ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులచే కరపత్రం ఆవిష్కరణ చేయడ మైనది. అదేవిధంగా తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు సమక్షంలో నూతన విద్యా సంవత్సరానికి ముందస్తు బడిబాట కార్యక్రమంలో ర్యాలీగా నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు వారి పిల్లలను పాఠశాలకు క్రమం తప్పకుండా పంపడం వలన ఉత్తమ ఫలితాలను ఆశించవచ్చని ప్రధానోపాధ్యాయులు సురేష్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సురేష్ గారు, ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి గారు సుజాత జ్యోతి శుభ వరలక్ష్మి రమణమ్మ మణెమ్మ, జాకీర్ హుస్సేన్, బలరాముడు, నాగేశ్వరరావు నాగరాజు ప్రదీప్ ప్రాథమిక పాఠశాల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రిజ్వాన ,జరీన, లక్ష్మీ, బజారన్న, మునెప్ప తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ శేషదాసుల ఆరాధన ఉత్సవాలకు అడిషనల్ కలెక్టర్ కుఆహ్వాన పత్రిక...

-అందజేసిన శేషదాసుల వంశస్థుడు దీరేంద్ర దాస్,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి సన్నిధానంలో వెలసిన శ్రీ శేషదాసుల 140 వ ఆరాధన ఉత్సవాలు వచ్చేనెల 4 5 6 తేదీలలో జరగనున్న ఉత్సవా లకు రావాలని బుధవారము జోగులాంబ గద్వాల జిల్లా అడిషనల్ కలెక్టర్ నర్సింగరావుకు మహోత్సవ ఆహ్వాన పత్రికను శేషదాసుల వంశీస్థుడు ధీరేంద్ర దాస్ అందజేశారు.వచ్చేనెల 4 తేదీన పంచామృతభిషేకం,శ్రీ ధన్వంతరి హెూమం, పండితులచే ప్రవచనములు, తీర్థ ప్రసాదము లు,భజన మండలి వారిచే భజన కార్యక్రమం,దాసవాణి కార్యక్ర మం,ఐదవ తేదీన పంచా మృతభిషేకం,పవమాన హెూమం, రథోత్సవం భజనచే వివిధ భజన మండలి వారిచే, పండితులచే ప్రవచనములు, దాసవాణి కార్యక్రమం,ఆరవ తేదీన పంచామృత అభిషేకం, శ్రీ సత్యనారాయణ పూజ, భజన కార్యక్రమం, పండితులచే ప్రవచనం, తీర్థ ప్రసాదములు జరుగుతాయి అని అన్నారు.

# అలంపూర్ పట్టణంలో కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ స్కీమ్ నిధులతో కట్టించిన భోజన శాల, వసతి గృహాలను ఉపయోగించుకొని రాష్ట్ర ప్రభుత్వము మరియు దేవాదయ శాఖ

బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు %రా%.రామచంద్రారెడ్డి ఇంకా ఎన్ని రోజులు సమయం కావాలి మీకు??
భక్తుల బాధలు మీకు రాష్ట్ర ప్రభుత్వం కు పట్టవా రాష్ట్ర ప్రభుత్వం సరైన మౌలిక సదుపాయాలు అందించడం లేదు భక్తులకు అసలు ప్రసాద్ భవనం ఉన్నది అని కూడాతెలియదు??



ఈరోజు అలంపూర్ పట్టణం నందు అలంపూర్ పట్టణ అధ్యక్షుడు ఎం శరత్ బాబు??ఆధ్వర్యంలో ఈరోజు ప్రసాద్ స్కీం తో పూర్తిఐన భవనం దెగ్గర బీజేపీ బృదం వెళ్లి పూర్తి గా పరిశీలన చేసి అనంతరం మాజీ జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ....కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ స్కీమ్ ద్వారా జోగులాంబ ఆలయానికి వచ్చు భక్తుల సౌకర్యం కొరకు నిర్మింపబడిన వసతి గృహాలు మరియు భోజనశాలను రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకోకపోవడం ద్వారా నిరసనను వ్యక్తం చేయడం జరిగింది . ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ?? గారు 2021 నందు 80 కోట్లు?? రూపాయలు అలంపూర్ కి కేటాయించగా సరిగా ఉపయోగించుకోకుండా కేవలం ఇక్కడి ప్రజా ప్రతినిధులు 36 కోట్ల 72 లక్షలు మాత్రమే?? వినియోగించుకోవడం జరిగింది, పైగా కట్టించి ఇచ్చిన వాసతిగృహలను కుడా రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీ కొండా సురేఖ గారు వినియోగించుకోవడం, ఇంకా మొక్కు తీర్చుకొని రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి గారు గమనార్థంగా మిగిలింది జోగులాంబ అమ్మవారి ఆలయంలో ఉన్న భోజనశాల సత్రం భక్తులు చాలా ఇబ్బందులకు గురవడం జరుగుతుంది కావున తక్షణమే భోజనశాలను కొత్తగా నిర్మించిన ప్రసాద్ స్కీమ్ దగ్గరకు తరలించగలరు మరియు భక్తుల కొరకు ఎలక్ట్రికల్ వాహనాలను ఏర్పాటు చేయవలసింది గా మరియు భక్తులకు నూతన భవనాన్ని అందించవలసిందిగా కోరడమైనది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కంటెస్టెంట్ అభ్యర్థి రాజగోపాల్ , రాష్ట్ర బీజేవైఎం ఉప అధ్యక్షులు రాజశేఖర్ శర్మ అలంపూర్ మండలం బీజేపీ అధ్యక్షులు ఈశ్వర్, జిల్లా కన్సిల్ నెంబర్ రంగస్వామి మరియు అలంపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి నరేష్, ప్రధాన కార్యదర్శి మహేష్ కార్యదర్శి పరుశురాం, మొదలగున వారు పాల్గొనడం జరిగింది

# ఉగ్ర దాడుల్లో జమ్ము కాశ్మీర్ పర్యాటకుల మరణం పట్ల...

దిగ్భ్రాంతి.. సంతాపం. వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఈడిగోనిపల్లి కృష్ణ,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 ( ప్రజా గొంతుక):



టెర్రరిస్టుల దాడిని తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కృష్ణ ఇటువంటి కిరాతక చర్యలు భారత ప్రజల సమైక్యతను, ధైర్యాన్ని ఎన్నటికీ దెబ్బతీయలేవుఈ దాడికి బాధ్యత వహిస్తున్న ఉగ్రవాద సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్న .దేశ ప్రజల ఐక్యతకు తెలంగాణ ప్రభుత్వంతో పాటు అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు రాజకీయ పార్టీల నాయకులు తోడ్పాటుగా కలవాలని కాంగ్రెస్ పార్టీ కృష్ణ అన్నారు.జమ్ము కాశ్మీర్ పహేల్గావ్ లో ఉగ్రవాదుల దాడిలో పలువురు పర్యాటకుల మరణం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకుడు కృష్ణ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, సంతాపం ప్రకటించారు.పలు ప్రాంతాల నుండి కాశ్మీర్ సందర్శనకు వచ్చిన వారిలో 27 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్య అని విచారం వ్యక్తం చేశారు. తీవ్రవాదుల చర్యను కృష్ణ ఖండించారు.మరణించిన వారి కుటుంబాలను ఆదుకుని అండగా నిలవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలనీ కేంద్రాన్ని కోరారు.

# యాత్రికుల పై ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన రామరాజు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన రామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.... జమ్మూ కాశ్మీర్ అందాలను చూడడానికి వెళ్లిన అమాయక యాత్రికుల పైన చేసిన ఉగ్రదాడి చేయడం పిరికిపంద చర్య అన్నారు.శక్తివంతమైన భారత దేశాన్ని ఎదురుకోలేకనే ఇలాంటి చాటు మాటు దాడులు చేయడం ముక్త ఖంఠంతో అందరు ఖండించాలన్నారు.
ఐక్యమత్యంతో ఉన్న భారత దేశంలో కులచిచ్చు పెట్టి భారత దేశాన్ని అల్లకల్లోలం చేయాలని పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులకు చేస్తున్న పని అన్నారు. అభివృద్ధిలో ముందున్న భారతకు ప్రపంచం దేశాలు ముందున్నాయన్నారు.మాలో మాకు ఎన్ని ఉన్నా దేశం జోలికొస్తే మేమంతా ఏకమై పోతామని, మంచికి చేయంధించింది.చేడు చేస్తే చూస్తూ ఊరుకోమని అక్కడ పేలిన ప్రతి తూటాకు రాలిన నెత్తుటి చుక్కకు జారిన కన్నీటి బొట్టుకు దీటైనా సమాధానం తప్పకుండా ఉంటుంది ఉండాలి అన్నారు.

# భూభారతి పై అవగహన సదస్సులు. గాంధారి.సదశివనగర్ మండల కేంద్రాలలో పాల్గొన్న. జిల్లా కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్.

**కామారెడ్డి. ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.**




భూ భారతి చట్టం పై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా బుధవారం సదాశివనగర్, గాంధారి రైతువేదికల్లో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని . చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసి, గడచిన 12 ఏండ్లుగా అనుభవంలో ఉంటూ 12.10.2020 నుండి 10.11.2020 మధ్య కాలంలో క్రమబద్దీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ , స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. అట్టి వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్త ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఆధార్ తరహాలో రైతులకు భూదార్ కార్డుల జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఇంతే నివృత్త చేసుకోవచ్చని తెలిపారు. గతంలో ధరణీలో అప్పీలు కు ఆస్కారం లేనందున సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని, ప్రస్తుతం తహసీల్దార్ ఇచ్చిన తీర్పులో అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు, ఆర్డీఓ తీర్పులో అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు. చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. సదాశివనగర్ లో జరిగిన కార్యక్రమంలో ఆర్డీఓ వీణ మాట్లాడుతూ, భూ భారతి చట్టం గురించి వివరించారు. గత ధరణీ లో 33 మాడ్యూల్స్ ఉండేదని, ఈ భూ భారతి చట్టంలో కేవలం 6 మాడ్యూల్స్ తో భూముల యాజమానుల సమస్యలు తీర్చడానికి వీలు కలుగుతుందని తెలిపారు. భూముల విస్తీర్ణం, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. వార సత్వంగా వస్తున్న యజమానులకు పేరు మార్పులు చేయవచ్చని, దానికి ముందు కుటుంబ సభ్యులకు నోటీసులు జారీ చేసి ఆర్డీఓ పూర్తి విచారణ జరిపి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్, స్టాంపు డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారనీ తెలిపారు. గతంలో ధరణీ లో అప్పీలు ప్రోవిజన్ లేదని, కేవలం సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని తెలిపారు. భూభారతి చట్టంలో తహసీల్దార్ నిర్ణయించిన వాటిపై అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉందని, ఆర్డీఓ ఇచ్చిన ఆదేశాలకు అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, ఒక వేళ కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరాలు ఉంటే భూమి ట్రిబ్యునల్ కు వెళ్లవచ్చని తెలిపారు. అంతకుముందు చట్టం పై రూపొందించిన వివరాలను ఆయా తహసీల్దార్లు వివరించారు.సదాశివనగర్ లో రైతు బంటు భూమేష్ మాట్లాడుతూ, ధరణీ పోర్టల్ వలన రైతులకు అన్యాయం జరిగిందని, కుటుంబాల్లో గొడవలు జరిగాయని తెలిపారు. గాంధారి లో జరిగిన సమావేశంలో రైతు రాజన్న మాట్లాడుతూ,పేద రైతులను దృష్టిలో పెట్టుకొని భూ భారతి ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతీ సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. రైతు లక్ష్మీ ప్రియ మాట్లాడుతూ, ప్రజలు రైతులు సామరస్యంగా, ఓర్పుతో భూముల సమస్యలు పరిష్కరించుకోవాలని, చట్ట ప్రకారం భూములు సంక్రమిస్తాయని తెలిపారు. ముకుంద రావు మాట్లాడుతూ, ధరణీ వ్యవస్థ వైఫల్యాలు చెందిందని , ధరణీ వలన పెద్దోడికి లాభం పేద వాడికి అన్యాయం జరిగిందని తెలిపారు. ఈ సదస్సులోఆయా మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు, పలువురు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాగా కష్టపడి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని.

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 23 కొండమల్లేపల్లి.




కొండమల్లేపల్లి మండల విద్యాధికారి ఆర్ నాగేశ్వరావు గారు కోరారు. వార్షిక పరీక్షా ఫలితాలు ప్రకటించి ఈ విద్యా సంవత్సరంలో 6 7 8 9 తరగతిలో ఫలితాలు సాధించిన విద్యార్థులందరికీ ప్రగతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు మల్లెలజనార్దన్ రెడ్డి,కట్టెబోయిన శ్రీనివాసులు, జాన్ నాయక్, శ్రీనివాస చారి శివ ప్రసాద్ రెడ్డి,సరస్వతి, నీరజ, శ్రీదేవి, నాగార్జున, బాలాజీ, బాబు, మధు,సైదులు,గణేష్, శ్రీధర్,ఆంజనేయులు,వెంకట్,పద్మ ప్రియ, శోభ రాణి, శ్రీను నాయక్, అశోక్ కుమార్, నజీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## నర్సాపురం పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:




మండల పరిధిలోని నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సందర్శించారు. బుధవారం మండల పర్యటనలో భాగంగా నరసాపురం పాఠశాలను సందర్శించిన ఆయన పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమై పాఠశాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.2023లో పాఠశాలలోని బాలికలకు ప్రభుత్వం తరఫున ఇచ్చిన సైకిళ్లను గురించి, వాటి వల్ల కలిగిన ప్రయోజనం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సైకిళ్ల పంపిణీ వలన సకాలంలో పాఠశాలకు హాజరవుతున్నామని, ఆర్థికంగా కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉందని విద్యార్థులు కలెక్టర్ కు తెలియజేశారు. సైకిలు వేసుకుని పాఠశాల కు వస్తున్నప్పుడు మార్గమధ్యంలో సైకిల్ పంచర్ అవుతున్నాయని విద్యార్థులు కలెక్టర్ కు తెలిపారు.దీంతో కలెక్టర్ సమస్యపై స్పందించి పంచర్ పడినప్పుడు విద్యార్థులే వేసుకునే విధంగా పంచర్ కిట్లను కూడా ఏర్పాటు చేయటానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పాఠశాలలో జరుగుతున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం లో పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో ఎందుకు చదవాలి దానివల్ల ఏమి ప్రయోజనాలు ఉన్నాయి అని తల్లిదండ్రులకు వివరించారు. కాబట్టి మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోని చదివించాలని... ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తాయని, ఈ వేసవి కాలంలో విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తల్లిదండ్రులకు వివరించారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు పాఠశాల లోని త్రాగునీరు, మరుగుదొడ్ల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే పాఠశాలలోని తాగునీటి సమస్యను పరిష్కరించాలని మిషన్ భగీరథ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా ఇంకుడు గుంటలను పరిశీలించి రెండు ఎకరాల విస్తీర్ణంలో ఇంకుడు గుంటను ఎలా ఏర్పాటు చేయాలని అనేకసార్లు మీటింగ్లో ప్రస్తావించిన విషయాన్ని గ్రామ సెక్రటరీ వివరించి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఇంకుడు గుంటలను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రధానోపాధ్యాయిని అభ్యర్థన మేరకు పాఠశాల ఆవరణంలో ఉన్న మధ్యాహ్న భోజన వంటశాలను పరిశీలించి, వెంటనే వంటశాల రెండువైపులా వంట వండుకోటానికి అనుకూలంగా బేస్ మట్టం నిర్మించి, దానిపై రేకుల షెడ్లను నిర్మించాలని స్థానిక ఐటిసి పిఎస్పీడీ సారపాక ఉన్నతాధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ తో పాటుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు, పాఠశ్శాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు. జిల్లా కలెక్టర్.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్.


అర్హత కలిగిన కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం లింగం పేట్ మండల కేంద్రం లోని బిసి కాలనీ కి చెందిన ఇబ్రహీం మమత రేకులషెడ్ ను కలెక్టర్ పరిశీలించారు. తాను కూలీ పనిచేస్తూ ఇద్దరు పిల్లలను పోషించుకుంటున్నాను అని, తన భర్త మరణించాడని, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలనీ కలెక్టర్ ను కోరారు. ప్రస్తుతం ఉన్న రేకుల షెడ్ ను తొలగించి, అదే స్థలంలో ఇల్లు కట్టుకుంటానని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే 5 లక్షల రూపాయలతో పాటు ఇతర మార్గాల ద్వారా ఇల్లు నిర్మించుకుంటానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఇతర సిబ్బంది ఉన్నారు.



## సిద్ధు రేణుక వివాహ వేడుకల్లో పాల్గొన్న...

ఏ ఎన్ ఎస్ న్యూస్ జర్నలిస్టు విజయభాస్కర్ బృందం,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (ప్రజా గొంతుక ):





జోగులాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండల పరిధిలోని ఇరిక్కీ చెడు గ్రామం నందు నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవుని మనసారా కోరుతూ.. నూతన వివాహ జంటకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ విజయభాస్కర్, వేమన్న, తిమోతి, మంతేష్, కోన్నాడు నాగరాజు, రాజు, మల్లికార్జున్, రాజులు పాల్గొన్నారు.

## బ్రహ్మజెముడు ఔషధ గుణాలు కలిగిన పండు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23( ప్రజా గుంతక):



ఇటీవల ఈమధ్య కొత్తగావచ్చిన ప్రపంచ దరిద్రపు దేశం చైనా నుంచి దిగుమతి అవుతున్న డ్రాగన్ ఫ్రూట్ కంటే చాలా రేట్లు పోషకాలు, ఔషధ గుణాలు కలిగిన అత్యుత్తమ పండు మన బ్రహ్మజెముడు పండ్లు. ఇవి పొలంగట్ల మీద పెన్సింగ్ లాగా పెంచుకొని పండ్లు వచ్చినప్పుడు తినొచ్చు పిండినల్లి తప్ప మరే ఇతర కీటకాలు ఆశించవు.మన దేశంలో ఉన్న గొప్ప పండుని ప్రమోట్ చేసుకోవడం తెలియక ఇలా ఇతరదేశపు పంటలు వేసుకుంటున్నారు. డ్రాగన్ ఫ్రూట్ కంటే చాలా రేట్లు %దీ12,నా,జ% విటమిన్లు కలిగిన మన బ్రహ్మజెముడు పండించి భారతీయతని కాపాడండి.

# ఉగ్రవాదుల మారణ హెూమం.. హిందువులపై లక్ష్యబద్ధ దాడులు!

ఇది మతపరమైన ఉగ్రవాదానికి పరాకాష్ట!లి ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి
సారా కుమార్ గౌడ్ బీజేపీ ఓబీసీ మోర్చా సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్, వికారాబాద్ జిల్లా కో-ఇంఛార్జి, తెలంగాణ
ప్రజా గొంతుక/ రంగారెడ్డి జిల్లా బ్యూరో(రాజమోని రవీందర్ గౌడ్)

జమ్మూ కాశ్మీర్‌లో మంగళవారం జరిగిన హిందువులపై ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇది మానవతను మరిచిపోయిన ఉగ్రవాదుల పాశవికత్వానికి ఉదాహరణ. కేవలం హిందువులనే లక్ష్యంగా చేసుకొని, ముస్లింలను వదిలిపెట్టిన విధానం చూస్తే ౦ ఇది మతపరమైన ఉగ్రవాద చర్య అనే విషయం స్పష్టంగా తేలిపోతుంది.ఇది యాదృచ్ఛికం కాదు. ఇది పక్కా పన్నాగం. మన దేశంలో మనకే రక్షణ లేకుండా చేస్తున్న ఈ దుష్టశక్తులను ప్రభుత్వం వెంటనే చిత్తుచేయాలి. మతపరమైన ఓటు బ్యాంకుల కోసం "లౌకికవాదం" అనే వాదనతో హిందుత్వాన్ని నిలదీయడమే కాకుండా ౦ అలాంటి భయంకర ఘటనలను కూడా క్షమించే వాతావరణం పెంచడం ఊహించలేనిది.ప్రశ్నించాలి ౦ హిందువుల ప్రాణాలకు విలువ లేదు అన్నట్టేనా?ఈ దేశాన్ని మతపరమైన మౌలికవాదానికి లొంగబెట్టేస్తామా భవిష్యత్తులో ఇలాంటి అమానవీయ ఘటనలు మళ్లీ జరగకూడదంటే, హిందువులంతా ఒకతాటిపైకి రావాల్సిన సమయం ఇది. మతతత్వ ఉగ్రవాదాన్ని గట్టిగా ఎదుర్కోవాలి. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలి. ఈ దాడికి పాల్పడ్డ వారిని ఒకరి తర్వాత ఒకరిగా పట్టుకుని శిక్షించాలి.ఈ మారణహెూమంలో అమాయకంగా ప్రాణాలు కోల్పోయిన వారికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి. ఇది కేవలం హిందువుల సమస్య కాదు ౦ ఇది భారతదేశ భద్రతకు పరీక్ష.ఇక చాలు! చర్యలు తీసుకోండి!



Sara Kumar Goud
BJP Obc morcha Social media state convener
Vikarabad District Co-incharge Telangana state .

# రోడ్డు నిర్మాణం చేపట్టాలి

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీ కృష్ణ
ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



దుమ్ముగూడెం మండల పరిధిలోని చిన్న నల్లబల్లి గ్రామం నుంచి కాశీనగరం, గోదావరి ఒడ్డు కాశీనగరం గ్రామాల మీదుగా సున్నం బట్టి గ్రామం వరకు రహదారి నిర్మాణం చేపట్టాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా బుధవారం కాశీనగరం గ్రామంలో యలమంచిలి వంశీకృష్ణ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న నల్లబెల్లి సెంటర్ నుంచి గోదావరి వద్దు కాశీనగరం వరకు గల రహదారి అలాగే గోదారోడ్డు కాశినగరం నుంచి సున్నం బట్టి వైపు వెళ్లే రహదారులు పూర్తిగా ధ్వంసం అయినాయి కావున నూతన రింగ్ రోడ్డు నిర్మాణం కోసం పనులను వెంటనే ప్రారంభించాలని ఆయన కోరారు. వేసవికాలంలో ఈ రోడ్డుపనులు జరగకపోతే వర్షాకాలం అధిక వర్షాల వల్ల, వరదల వల్ల రోడ్డు మరింత పాడయ్యే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. ఇండ్ల స్థలాలు లేని పేదలకి వెంటనే స్థలాలు కేటాయించాలని ఆయన కోరారు. రైతు కూలీలకు ఇస్తానన్న 12 వేల రూపాయల సాయం వెంటనే అందించాలని ఆయన కోరారు. సీతమ్మ సాగర్ పూర్తి కాకుండానే సీతారామ ప్రాజెక్టు కోసం నీళ్లు తీసుకు వెళ్ళటం వల్ల ఎన్నడు లేనివిధంగా గోదావరి ఎండిపోయే పరిస్థితి వచ్చిందని ఆయన అన్నారు. దీనివలన సాగునీరు తాగునీరుకి ఇబ్బంది అయ్యే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు అన్నారు. చివరకు తాగునీరు కోసం వేరే ప్రాంతాల నుంచి నీళ్లు తీసుకురావాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సతీష్, సులేమాన్, వెస్లీ, సుధాకర్, బిక్షం,ఝాన్సీ, వజ్రం, స్వరూప, రత్నకుమారి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం సిద్ధం కావాలి... లక్ష్మీనారాయణ .

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై మే 20న 11 కేంద్ర కార్మిక సంఘాలు నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. బుధవారం సిఐటియు గుర్రంపోడ్ మండల ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం నీలం ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మే1న ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని మండలంలో అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఆ మేడే అమరవీరుల స్ఫూర్తితో వారు సాధించిన హక్కులపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాడికి వ్యతిరేకంగా మే 20న 11 కేంద్ర కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ ఫెడరేషన్లు దేశవ్యాప్తంగా చేస్తున్న సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక హక్కులను కాలరాస్తుందని విమర్శించారు.77 ఏండ్ల స్వతంత్ర భారతంలో కార్మికుల రెక్కల కష్టంతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు దారా దత్తం చేస్తుందని అన్నారు.ఈ ప్రైవేటీకరణతో సామాజిక న్యాయం దెబ్బతింటుందని రిజర్వేషన్లు రద్దు అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే ధరలు అవకాశాన్ని అంటుతుంటే మళ్లీ పెట్రోల్ గ్యాస్ ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. 11ఏళ్ల బిజెపి పాలనలో దేశం అన్ని రంగాల్లో అధోగతి పాలైందని అన్ని తరగతుల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజల మధ్యన కుల మతాల పేరుతో విభజన సృష్టించి రాజకీయం పబ్బం గడుపుతుందని అన్నారు.మోడీ విధానాలపై కార్మిక వర్గం ప్రతిఘటనే మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మె అని అన్నారు.145 కోట్ల ప్రజల ప్రయోజనాల కోసం జరిగే ఈ దేశభక్తియుత సమ్మెలోకార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు వనమాల కామేశ్వర్,సిఐటియు మండల కన్వీనర్ పి సర్వయ్య,నాయకులు, జ్వాలం యాదయ్య అందుగుల నరేష్, రేపాక యాదమ్మ,భీమనపల్లి నాగమ్మ, శంకర్, రేపాక ఎల్లమ్మ, పగిడిమర్రి క్రాంతి, అందుగుల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు,ఆర్పీల కోసం ఉపాధ్యాయుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

డిఈఓ రమేష్ కుమార్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-



జిల్లాలో 20 మండలాల్లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల స్థాయిలో మండల, జిల్లా స్థాయిలో రిసోర్స్ పర్స న్స్(ఆర్పీ)గా పనిచేయుటకు ఆసక్తి గల ఉపాధ్యాయుల నుంచి దర ఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో రమేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24వ తేదీలోపు డీఈవో కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని తెలిపారు.మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఎంపిక కమిటీ రిసోర్స్ పర్సన్లను ఎంపిక చేస్తుందని తెలిపారు.జిల్లాలోని 20 మండలాల్లో ప్రాథమిక, ఉన్నత పాఠశాల స్థాయిలో మండల, జిల్లాస్థాయిలో రిసోర్స్పర్సన్లుగా పని చేసేందుకు ఆసక్తి గల ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ రమేష్ కుమార్ కోరారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఉపాధ్యాయుల శిక్షణకు అవసరమైన ఆర్పీలు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నలుగురు, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు నలుగురు,36 మంది తెలుగు మీడియం ఉన్నత స్థాయి(జిల్లా)కి,10 మంది ఉన్నత స్థాయి ఉర్దూ మీడియం,ప్రాథమిక స్థాయి(మండలం)కి 160 మంది,ప్రాథమిక (జిల్లా) 10 మంది, నలుగురు ఉర్దూ మీడియంకు మొత్తం 228 మంది ఉపాధ్యాయులు శిక్షణ ఇచ్చేందుకు రిస్పర్స్ పర్సన్లుగా అవసరం కానున్నారని డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. ఈ వేసవిలో ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు ఉంటాయని చెప్పారు. రిసోర్స్ పర్సన్ల ఎంపిక తర్వాత మే నెలలో ఆ ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తామని డీఈవో తెలిపారు.ఈ నెల 30 వరకు మండల,జిల్లా పరిధిలో రిసోర్స్ పర్సన్ల ప్రక్రియ పూర్తి చేసి ఎస్సీఈఆర్టీకి జాబితా పంపాలని విద్యాశాఖ ఆదేశాలు జారీచేసినట్లు డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు.

# ఖబర్దార్ పాకిస్తాన్ ఉగ్రవాదులారా..


రోడ్డ కిష్టయ్య విజయలక్ష్మి పౌండేషన్ చైర్మన్ రోడ్డ అజయ్ కుమార్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-



జమ్ము కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో ఉగ్రవాదులు పంజా విసిరారని పర్యాటకుల పై జరిగిన కాల్పుల ఘటనలో 27 మందికి పైగా దుర్మరణం పాలయ్యారని ఎంతోమంది అమాయక పర్యాటకులు గాయపడ్డారని ఖబర్దార్ ఉగ్రవాదులరా అంటూ రోడ్డ కిష్టయ్య విజయలక్ష్మి పౌండేషన్ చైర్మన్ రోడ్డ అజయ్ కుమార్ హెచ్చరించారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో రోడ్డ కిష్టయ్య విజయలక్ష్మి పౌండేషన్ చైర్మన్ రోడ్డ అజయ్ కుమార్ పేర్కొంటూ..ఉగ్రవాదుల దుశ్చర్యతో ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయని పేర్కొన్నారు. పహల్గాంలోని బైసరన్ వ్యాలీ ఎగువ ప్రాంతంలోని ఒక పర్యాటక రిసార్టు వద్ద ఈ దాడి జరిగిందనీ ఈ ప్రాంతానికి కేవలం కాలినడకన లేదా గుర్రాల ద్వారా మాత్రమే చేరుకునే వీలుంటుందన్నారు. ఇలాంటి ప్రాంతంలో పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. సైనిక తరహా దుస్తుల్లో వచ్చిన దుండగులు ఈ దాడికి తెగించారని పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని పక్కా ప్రణాళికతోనే ఈ దాడికి పాల్పడ్డారని రోడ్డ కిష్టయ్య విజయలక్ష్మి పౌండేషన్ చైర్మన్ రోడ్డ అజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాద కుక్కలను ఏరి వేస్తామని దీని వెనుక పాకిస్తాన్ ప్రమేయం ఉందని ఆయన ఘాటుగా విమర్శించారు. భారత్ శాంతిని కాంకాంక్షిస్తుంటే పాకిస్తాన్ మాత్రం ఉగ్రవాదులను ప్రేరేపించి శాంతికి భంగం వాటిల్లెల విచ్చర్ల పాల్పడుతుందని రోడ్డ కిష్టయ్య విజయలక్ష్మి పౌండేషన్ చైర్మన్ రోడ్డ అజయ్ కుమార్ అన్నారు. ఉగ్రవాదులను పక్క ఎరివేస్తామని కేంద్రం చూస్తూ ఊరుకోదని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా నేతృత్వంలో ఉగ్రవాదులకు తగిన గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు. యావత్ భారతావని ఈ దుశ్చర్యను రాజకీయాలకు అతీతంగా ఖండించాలని భారతమాత సేవలు అందరూ ఏకమై ముక్తకంఠంతో పాకిస్తాన్ దుశ్చర్యలను ఖండించాలని రోడ్డ కిష్టయ్య విజయలక్ష్మి పౌండేషన్ చైర్మన్ రోడ్డ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు.

# అమాయకులపై ఉగ్రవాదుల కాల్పులు: క్షమించరాని నేరం

నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ పహల్గాం కాల్పుల ఘటనపై తీవ్ర ఆవేదన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 23 (రాజేంద్రనగర్ నియోజకవర్గం)ప్రజా గొంతుక



జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్ సమీపంలోని పహల్గాం బైసరన్ మైదానంలో మంగళవారం ఉగ్రవాదులు జరిపిన కాల్పుల ఘటనపై నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అమాయక పర్యాటకులను లక్ష్యంగా చేసుకున్న ఈ దాడిని ఆయన "క్షమించరాని నేరం"గా అభివర్ణించారు.నిరాయుధ పర్యాటకులపై దాడి చేయడం నిస్సహాయతకు మరియు మానవత్వానికి మచ్చ. ఇలాంటి క్రూర చర్యలు దేశ శాంతిని భంగపరచలేవు. భారత ప్రజలు అన్ని విపత్తులను ధైర్యంగా ఎదుర్కొంటారు. ప్రతి పౌరుడూ ఉగ్రవాదాన్ని తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారు" అని గౌడ్ పేర్కొన్నారు.ఉగ్రవాదాన్ని నిర్మూలించాలి"రక్తపాతంతో రాజకీయ ప్రయోజనాలు సాధించాలన్న ఆలోచన సిగ్గుచేటు. దేశ సమగ్రతను కాపాడటంలో ప్రతి పౌరుడి బాధ్యత ఉందని గుర్తించాలి. ఇలాంటి దాడులకు తక్షణంగా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని, మూలం నరికి వేయాలి. సైనిక బలంతో ఉగ్ర మూలాలను మట్టుపెట్టాల్సిన అవసరం ఉంది," అని గౌడ్ తెలిపారు.ప్రగాఢ సానుభూతిఈ దాడిలో మృతి చెందిన పర్యాటకుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, కేంద్ర ప్రభుత్వం వారి కుటుంబాలకు ఆర్థికంగా, మానసికంగా అండగా నిలవాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ను కలిసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



హైదరాబాద్ గాంధీభవన్ లో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ భవన్లొ మీనాక్షి నటరాజన్ ని మర్యాదపూర్వకంగా కలిసాను.నాతో పాటుపార్లమెంట్ లో కలిసి పనిచేసిన వ్యక్తి.తెలంగాణ రాష్ట్ర కృవహారాల ఇంచార్జీ గా వచ్చిన తరువాత మొదటి సారి కలిసాను. జిల్లాల వారీగా ఇంచార్జిలు,పార్టీ నిర్మాణం పై చర్చ జరిగింది.స్థానిక ఎన్నికలు,సమీపిస్తున్న తరుణంలో పార్టీ ని ఇంకా బలోపేతం చేయడం,నన్ను కూడా యాక్టీవ్ రోల్ ప్లే చేయాలనీ కోరారు.

# పహల్గామ్ ఉగ్రదాడి పిరికిపంద చర్య

తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కుట్ర దాడులతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని తగ్గించలేరు.ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో టూరిస్టులపై జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.వారు మాట్లాడుతూ సామాన్యులపై ఉగ్రదాడి పిరికిపంద చర్య. ఉగ్రవాదులను,వారి హింసాత్మక చర్యలను యావత్ భారత దేశం ముక్త కంఠంతో ఖండిస్తుంది.కుట్ర దాడులతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని తగ్గించలేరు. భారత ప్రభుత్వం ఉగ్ర వాదాన్ని ఉక్కు పాదంతో అణిచివేసే చర్యలకు పూనుకోవాలి.ఈ దుర్ఘటనలో కుటుంబ సభ్యులను కోల్పోయిన వారికి భగవంతుడు మనోధైర్యాన్ని, శక్తిని కల్పించాలనీ,గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా అని అన్నారు.



# గౌరవ వేతనం అందజేసిన మాజీ ఎంపీటీసీ తడక పారిజాత మోహన్


ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామ ప్రైమరీ స్కూల్ విద్యా వాలంటీర్ కు గౌరవ వేతనం కింద మాజీ ఎంపీటీసీ తడక పారిజాత మోహన్ బుధవారం రోజున 30 వేల రూపాయలు అందజేయడం జరిగింది.ఈ సంవత్సర కాలం పాటు ప్రభుత్వ ఉపాధ్యాయులు లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో మా గ్రామ విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యా వాలంటీర్ ను నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ వెంకట్ రెడ్డి గ్రామ పెద్దలు తడక మోహన్ మాజీ ఉపసర్పంచ్ పాలమాకుల యాదయ్య పాఠశాల ఉపాధ్యాయురలు మరియు గ్రామస్తులు బుట్టి కృష్ణ యనమల సంజీవ గుర్రం ప్రమోద్ కుమార్ తడక కోటేశ్వర్ పబ్బతి పుల్లయ్య తడక వెంకటేశం గంగాదేవి రామచంద్రం మేడి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీ యూసీ రాష్ట్ర కమిటీలోకి శంషాబాద్ శబ్దం

కార్మిక నేతలు నర్రగిరి, అన్నెపు ప్రభుకు ఘన గౌరవం"ప్రభు లేని కార్మిక పోరాటం అసంపూర్ణం" %-% పర్వతాలు "పరిష్కారానికి కార్యాచరణే ఆయుధం" %-% పల్లా దేవేందర్ రెడ్డిశంషాబాద్, ఏప్రిల్ 23( ప్రజా గొంతుక)





శంషాబాద్ /ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు శంషాబాద్‌లో ఉత్సాహభరితంగా జరిగాయి. రెండు రోజుల పాటు సాగిన సమావేశాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్మిక నేతలు హాజరై, కొత్త రాష్ట్ర కమిటిని ప్రకటించారు. ఈ కమిటీలో శంషాబాద్‌కు చెందిన యువ కార్మిక నాయకులు నర్రగిరి, అన్నెపు ప్రభు ఏకగ్రీవంగా సభ్యులుగా ఎన్నిక కావడం శంషాబాద్ కార్మిక సంఘాలకు గర్వకారణమైంది.విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ"ప్రభు గారు సమస్యలను విని వదలరు. పరిష్కారానికి కార్యాచరణే ఆయుధం అన్నట్లు ఆయన ఉద్యమ తీరులో స్పష్టంగా కనిపిస్తుంది. ఈ ఎన్నిక శంషాబాద్ కర్తవ్యనిబద్ధతకు గుర్తింపు." ఆహ్వాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు అన్నారు %-"ప్రభు లాంటి శక్తివంతమైన నాయకులు ఉద్యమానికి కొత్త ఊపు తీసుకొస్తారు. ఆయన లాంటి నేతలు ఉన్నంత వరకు కార్మిక ఉద్యమం,బలోపేతమవుతుంది."ఎన్నికైన నేత అన్నెపు ప్రభు మాట్లాడుతూ"ఈ పదవి గౌరవం కంటే బాధ్యత ఎక్కువ. కార్మికుల సంక్షేమ నిధులను నిజమైన హక్కుదారులకు అందించడమే లక్ష్యం. తంబు బయోమెట్రిక్ వంటి ప్రజావ్యతిరేక విధానాలపై గట్టి పోరాటం చేస్తాం.నర్రగిరి తన మాటల్లో."రాష్ట్ర స్థాయిలో బాధ్యత వహించాల్సిన బాధ్యత మాపై ఉంది. శంషాబాద్ కార్మికుల గొంతుగా మేము నిలుస్తాం. మేము చేసే ప్రతి అడుగు కార్మికుల హక్కుల కోసం."ఈ సందర్భంగా కమిటీలో ఎన్నికైన నేతలందరినీ ఘనంగా సన్మానించగా, నర్రగిరి, అన్నెపు ప్రభు కు ప్రత్యేక శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు. రాష్ట్ర నేతల సమక్షంలో ఈ కార్యక్రమం ఉత్సాహంగా ముగిసింది.

# ఉగ్రవాదుల మారణ హోమం.. అత్యంత దారుణం..

వి.ఆర్.ఎస్ ఫౌండేషన్ చైర్మన్ వేముల రఘు (రాఘవేందర్)
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-



జమ్మూ కాశ్మీర్ లో మంగళవారం రోజున హిందువులపై అక్కడి ఉగ్రవాదులు చేసిన దారుణ మారణకాండ అత్యంత హేయనీయమని వి.ఆర్.ఎస్ ఫౌండేషన్ చైర్మన్ వేముల రఘు (రాఘవేందర్) అన్నారు. కేవలం హిందువులను మాత్రమే లక్ష్యంగా చేసుకొని, ముస్లింలను వదిలిపెట్టి దారుణంగా హతమార్చడం ముస్లిం ఉగ్రవాదుల దురాగతానికి పరాకాష్టగా అభివర్ణించారు. మన దేశంలోనే మనకు రక్షణ లేకుండా చేస్తున్న ఇలాంటి ఉగ్రవాదులను ప్రభుత్వం కూకటివేళ్లతో అణిచివేయాలని,ఇతరుల మతోన్మాదాన్ని సమర్థిస్తూ, హిందుత్వాన్ని అడుగడుగున అవమానిస్తూ శ్రీరంగనీతులు చెప్పే లౌకికవాదులు జరుగుతున్న ఈ దారుణాలకు కారణం ఎవరో సమాధానం చెప్పాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి దారుణాలు చోటు చేసుకోకుండా ఉండాలంటే హిందువులంతా ఒక తాటి పైకి రావాలని,మతోన్మాదులను ఎదిరించి నిలవాలని వి.ఆర్.ఎస్ ఫౌండేషన్ చైర్మన్ వేముల రఘు (రాఘవేందర్) పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఉగ్రవాదుల ఘాతకానికి బలైన వ్యక్తుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# భవన నిర్మాణ కార్మికులను బలి చేస్తూ... ప్రభుత్వం తంబు తంత్రం ఆపాలి!

బయోమెట్రిక్ తంబు సిస్టం రద్దు చేయాలి %-% ఏఐటీయూసీ
శంషాబాద్/ఏప్రిల్ 23(ప్రజా గొంతుక




"కడుపు నిండాలంటే చెమట ఒలకాల్సిన శ్రమికులపై ం ఇంకెన్ని ప్రయోగాలు? శ్రమజీవులపై ప్రభుత్వం అమానుషంగా వ్యవహరిస్తోంది!" అంటూ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తీవ్రంగా విరుచుకుపడ్డారు ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎం. నరసింహ.,గత రెండు రోజులుగా నిర్వహించిన నాల్గవ రాష్ట్ర మహాసభ ముగింపు సందర్భంగా బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో, ఆయన మాట్లాడుతూ ం "బయోమెట్రిక్ తంబు సిస్టం పేరుతో వేలాది కార్మికులను సంక్షేమ పథకాల నుంచి బహిష్కరిస్తున్నారు. ఇది కార్మికుల ఆకలి మీద కత్తిపోటు. తక్షణమే ఈ విధానం రద్దు చేయాలి. లేకపోతే కార్మికుల గళం రోడ్డెక్కి ప్రభుత్వాన్ని కుదిపేస్తుంది," అంటూ హెచ్చరించారు.ప్రభుత్వ వైఫల్యాలపై సభలో 22 కీలక తీర్మానాలు ఆమోదం పొందాయి. అవిలేబర్ అడ్డాల వద్ద శౌచాలయాలు, మంచినీరు వంటి మౌలిక సదుపాయాల కల్పన.వలస కార్మికుల చట్టాన్ని కఠినంగా అమలు చేయడం.ప్రతి భవన కార్మికుడికి కేంద్ర, రాష్ట్రాల తరఫున పక్క ఇల్లునిర్మాణ రంగం మందగమనం వల్ల కార్మికులకు నెలకు 15 రోజుల వేతన నష్టపరిహారం.ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు రూ. 6 నుండి 10 లక్షల ఎక్స్ గ్రేషియానిత్యావసర వస్తువుల ధరల నియంత్రణపై ప్రభుత్వం జోక్యంపని ప్రదేశాల్లో తప్పనిసరిగా సేఫ్టీ పరికరాల అమలు.కార్మిక సంక్షేమ బోర్డు నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్లించకుండా కాపాడాలికేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను పూర్తిగా రద్దు చేయాలి"కార్మికుల హక్కుల కోసం పోరాటం ఊపందుకుంటుంది. ప్రభుత్వం కనీస అనుభూతి కలిగి తక్షణమే తంబు సిస్టం ఉపసంహరించకపోతే... ఇక మేము సమరానికి సిద్ధం," అని నరసింహ హెచ్చరించారు.కొత్తగా ఏర్పడిన రాష్ట్ర కమిటీ:అధ్యక్షుడుగా మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్,కార్యనిర్వాహక అధ్యక్షుడుగా గన్నారం రమేష్,ప్రధాన కార్యదర్శిగా పల్లా దేవేందర్ రెడ్డి.విలేకరుల సమావేశంలో పాల్గొన్న నేతలు:ఆహ్వాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు, రాష్ట్ర కార్యదర్శులు కమతం యాదగిరి, మల్లికార్జున్, శివశంకర్, ఎస్. మల్లేష్, కోశాధికారి కన్య గారి నరసింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నర్రాగిరి అన్నపు ప్రభు, మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే విలువ

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు

ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామంలో బుధవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా ఏ.ఏ.పి, ఫండ్స్ ద్వారా నూతనంగా నిర్మించిన వంటశాల,గదిని, మరుగుదొడ్లు ప్రహరీ గోడలు పనులను 43,00,000/-లక్షల నిధులతో ప్రారంభించి ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యకు పెద్దపీట వేశామని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల ను ఎంచుకోవాలని ప్రభుత్వ పాఠశాల చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని మన ప్రజా పాలన ప్రభుత్వంలో విద్య కోసం ఎంతైనా నిధులు తెస్తామని అని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో బసిరుద్దీన్ ఎంపీడీవో భాస్కరరావు, ఎంఈఓ,,ఆర్ హెచ్ఎం నరేంద్ర చారి, సుల్తానాపూర్ మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు, సంతోష్ రావు, విజయ భాస్కర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్, పరశురాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు....



# సర్వే నెంబర్ 117 గల ప్రభుత్వ భూమికి రక్షణ కల్పించండి.కొండా కౌశిక్

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భూభారతి చట్టం ప్రకారం ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవు.జిల్లా కలెక్టర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో ని రాహుల్ విజ్ఞాన్ భవన్ లో నేడు ఏర్పాటు చేసిన భూభారతి చట్టం 2025 అవగాహన సదస్సు కై విచ్చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ కి బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు కొండా కౌశిక్ మండలంలోని సమస్యలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా కొండా కౌశిక్ మాట్లాడుతూ చర్ల మండల కేంద్రంలోని సాయిబాబా గుడి సమీపంలో గల సర్వేనెంబర్ 117 లో గల ప్రభుత్వ భూమిని ఇటీవల కాలంలో కొందరు దుర్మార్గులు చట్టానికి వ్యతిరేకంగా ఆక్రమించడం జరిగిందని అట్టి విషయాన్ని తెలుకున్న మండల తాసిల్దార్ అట్టి భూమిని సర్వే జరిపి ప్రభుత్వ భూమిగా గుర్తించి ఆ స్థలంలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేస్తే ఆ బోర్డును ఆక్రమణదారులు దొంగతనంగా తొలగించినారని అట్టి విషయాన్ని చర్ల మండల తాసిల్దార్ దృష్టికి అనేకసార్లు వినపత్రాలు ఇచ్చినప్పటికీ చర్యలు శూన్యమని బహుజన సమాజ్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు కొండ కౌశిక్ చర్ల పర్యటనకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. హెచ్చరిక బోర్డును తొలగించిన దుర్మార్గుల పై వెంటనే రెవిన్యూ అధికారులు చట్టపరమైన చర్యలు చేపట్టకపోవడం కారణంగానే వారు దౌర్జన్యంగా అక్కడ నివాసం ఉంటున్నారని ఆయన కలెక్టర్ కి తెలియజేశారు. ఇట్టి విషయంలో రెవిన్యూ అధికారుల నిర్లక్ష్య వైఖరి మానుకోవాలని అన్నారు. ప్రభుత్వ అధికారులు స్వాధీనపరచుకున్న అట్టి ఇండ్లలో అక్రమ దారులు నివాసం ఉండడం రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమని ఆయన తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ప్రభుత్వానికి పూర్తి వ్యతిరేకంగా వ్యవహరిస్తూ రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును తొలగించి దౌర్జన్యంగా అక్కడే నివసిస్తున్న దుర్మార్గులపై చట్ట పరమైన చర్యల్ని తక్షణమే చేపట్టి వారిని అక్కడనుండి ఖాళీ చేసి ప్రభుత్వ భూములను కాపాడాలని ఆయన కలెక్టర్ ని కోరారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ భూమిలో రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును తొలిగించిన వారిపై రెవిన్యూ అధికారులు స్వాధీన పర్చుకున్న ఇండ్లలో నివాసం ఉంటున్న దుర్మార్గుల పై చట్టపర చర్యలు చేపడతామని తెలిపారు.

# 10 కోట్ల గిరిజనుల హక్కులని కాపాడుకుందాం.ముక్తి సత్యం

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా






భద్రాద్రి కొత్తగూడెం ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జిల్లా సదస్సుని జయప్రదం చేయండి.భారతదేశంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న అడవి ముద్దు బిడ్డలు ఆదివాసీల హక్కులను కాపాడుకుందాం ఈ హక్కుల పరిరక్షణకై ఈ నెల 25న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి సదస్సు భద్రాచలంలో జరుగుతుందని దీనికి అధిక సంఖ్యలో ఆదివాసి గిరిజనులు పాల్గొని జయప్రదం చేయాలని లిఆలిండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, రాష్ట్ర కన్వీనర్ సుర్ణపాక నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. అనంతరం పోస్టర్ ల ఆవిష్కరణ చేయడం జరిగింది. భద్రాచలంలో జరిగిన ఆదివాసి ట్రైబల్ ఫోరం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో గిరిజనులు ఎన్నో వివిధ జాతులుగా ఉన్నారు దట్టమైన అడవి ప్రాంతంలో కొంతమంది సమీప అడవి ప్రాంతంలో నివసిస్తున్నారు దేశంలో 145 కోట్ల జనాభాలో 10 కోట్ల మంది ఆదివాసీలే ఉన్నారు.ఈ జనాభాలో 420 గిరిజన తెగలు ఉన్నాయి ఇతర సామాజిక వర్గాలతో పోల్చినప్పుడు ఆర్థిక సామాజిక వెనకబడుతనం వీరికి ఎక్కువ ఉన్నది ఆర్థిక వనరులు ఎక్కువగా ఉన్న ఆర్థిక అభివృద్ధి తక్కువగా ఉంది. ఐదు ఆరో షెడ్యూల్ గిరిజన నివాస ప్రాంతాల్లో 80% ఖనిజాలు ఉన్నాయి విస్తరణమైన భూభాగం జలవనులు అటవీ సంపద ఉంది. ఆదివాసుల కోసం అనేక చట్టాలను పిసా యాక్టు 1/70 లాంటివి ఉన్న అవి గిరిజనులకు ఉపయోగపడే విధంగా లేవు. చట్టాలు ఉన్నవాడికి చుట్టాల క్రమంలో ఆదివాసీల హక్కుల చట్టాలను ఉల్లంఘిస్తూ పాలకులే అటవీ ప్రాంతంలో ఆదివాసీలను వెల్లగొట్టడం కోసం దాడులు హత్యలు చేస్తున్నటువంటి పరిస్థితి ఉంది అటవీ ప్రాంతంలో 83 రకాల సంపద వారి చేతిలో ఉంటే ఆ ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం ప్రయత్నాలు కొనసాగిస్తోంది. ఆదివాసి గిరిజనుల హక్కుల కాపాడడం కోసం గతంలో ఈ ఆల్ ఇండియా ట్రైబల్ ఫారం జాతీయ రాష్ట్ర నిర్మాణ కమిటీలు ఏర్పాటు చేసుకుంది ఇప్పుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నిర్మాణం సదస్సును నిర్వహిస్తా ఉంది.దీనికి అధిక సంఖ్యలో ఆదివాసి, మేధావులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాలు ఏఐటిఎఫ్ జిల్లా నాయకులు మోకాల్ల రమేష్,సున్నం భూలక్ష్మి,తోట నాగమణి సతీష్ సూర్యకాంతం తదితరులు పాల్గొన్నారు.

# పహల్గాం ఉగ్రవాదుల దాడి పాశావీక చర్య.మంద వెంకటేశ్వర్లు

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



ఖమ్మం జమ్ము కాశ్మీర్ పహల్గాంలో అత్యంత క్రూరంగా దాడి చేసి 26 మంది భారతీయ పౌరులను చంపేయడం అత్యంత కిరాతకమైన పాశవిక చర్యని ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. ఓ ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ పర్యాటకులే లక్ష్యంగా ఆర్మీ యూనిఫాంలో వచ్చి మతం అడిగి మరీ కాల్పులు జరిపి, దొరికిన వాళ్లను దొరికినట్టు కాల్చి రక్తశక్తం చేసి మరణహోమం సృష్టించిన మత ఉన్మాదుల చర్యలను పిరికిపంద చర్యగా అభివర్ణించారు. 26 మంది ప్రజల ప్రాణాలను పొట్టన పెట్టుకున్న ఉగ్రముఖలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాకిస్తాన్ కు చెందిన టెర్రరిస్ట్ గ్రూప్ పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టెర్రర్ దాడికి యావత్ భారత్ ముక్తకంఠంతో ఖండిస్తోందని. మతం ముసుగులో హిందూ మతం అడిగి మరీ హతమార్చడం అత్యంత ఆటవీక చర్యని అన్నారు.ఈ దాడి తీవ్రమైన దిగ్భ్రాంతికరం. ఇది అమానవీయ చర్య, క్షమించరానిదని. ఉగ్రదాడులకు పాల్పడే వారిపై యావత్ దేశం ఐక్యంగా పోరాడుతుందని. జమ్మూ కాశ్మీర్ లో సాధారణ పరిస్థితి కొరకు ప్రభుత్వం కృషి చేయాలని. పౌరుల ప్రాణాలకు పగడ్బందీ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మతం ముసుగులో భారత్ పై దాడులు చేసే వారి పట్ల భారత ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పగడ్బందీ చర్యలు చేపట్టాలని భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని భారత ప్రభుత్వాన్ని కోరారు.

# ఇష్ట రీతిన ఫ్లెక్సీలు, హోర్డింగులు ఏర్పాటు చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు.

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడ కూడా అనుమతులు లేకుండా ఎవరైనా ఇష్ట రీతిన హోర్డింగులు కడితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. ఇటీవల కాలంలో కొందరు రోడ్ల పక్కన, డివైడర్లకు మధ్య ఇష్టానుసారంగా ఫ్లెక్సీలు కడుతున్నారు.ఇలాంటి చర్యల వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నది. అంతే కాకుండా వర్షాలు,ఈదురు గాలులు నేపథ్యంలో ఫ్లెక్సీలు,హోర్డింగ్ లు తెగిపోయి ప్రమాదాలు సంభవించే అవకాశాలు కూడా ఉన్నాయి.కాబట్టి గ్రామ పంచాయతీ అధికారుల అనుమతి తీసుకున్న ప్రకారం వారు కేటాయించిన స్థలాల్లోనే ఫ్లెక్సీలు, హోర్డింగులు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేయడం జరుగుతుంది. ఇక మీదట ఎవరైనా ఇష్టానుసారంగా నిబంధనలకు విరుద్ధంగా ఫ్లెక్సీలు, హోర్డింగులు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలకు మరియు ఇతర ప్రమాదాలకు కారకులయ్యే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎలాంటి పుట్టినరోజు, ఇతర కార్యక్రమాలకు సంబంధించిన, బ్యానర్లను అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన, ప్రమాదాలకు కారణమయ్యేలా ఏర్పాటుచేసిన వారిపై ఖచ్చితంగా చర్యలు తప్పవు. అంతేకాకుండా ఆ ఫ్లెక్సీలు, హోర్డింగులు ప్రింటింగ్ చేసే వారిపై కూడా చర్యలు తీసుకోవడం'జరుగుతుంది.

# ఏసీబీవలలోఎలక్ట్రికల్ ఏఈ

వనపర్తి జిల్లా...



పదివేలు లంచం తీసుకుంటూ %ూజదీ% అధికారులకు చిక్కిన ఖిల్లా ఘనపూర్ ఎలక్ట్రికల్ %ూజు% కొండన్న...వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండలం గ్రామంలో ఆగ్రో ఇండస్ట్రియల్ 160 కె.వి పనులను పూర్తి చేయడంతో వీటికి సంబంధించిన బిల్లును అప్రూవల్ చేయాలని కాంట్రాక్టర్ సలీం అడగడంతో అమౌంట్ డిమాండ్ చేశారు. 10000 రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుబడ్డాడు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన మెదక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిల్లా శంకర్

ప్రజాగొంతుక (మెదక్ ఏప్రిల్ 23)



ధాన్యం కొనుగోలు కేంద్రం ను మెదక్ మండలం పరిధిలోని పేరూరు గ్రామంలో బుధవారం రోజున మెదక్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కిల్లా శంకర్ ప్రారంభించారు,అనంతరం కీల శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి గింజ కొంటుందని అన్నారు, ఈ కార్యక్రమంలో, ఏపీఎం ఇందిరా, సీసీ మహాలక్ష్మి సీసీ శ్రీనివాస్, గ్రామ మహిళ సమాఖ్య అధ్యక్షురాలు జి గంగమని ఉపాధ్యక్షులు ఎం అనూష, సీఏ సుజాత పేరూరు గ్రామ రైతులు,శేకయ్య సాయిలు యాదగిరి మల్లేశం నర్సింలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఖబర్దార్ పాకిస్తాన్ ఉగ్రవాదుల్లా

బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు చాకలి బంధయ్య ఉగ్రవాద కుక్కలను కేంద్రం ఏరిపారేస్తుందని స్పష్టీకరణ ప్రజా గొంతుక,చౌడాపూర్:



జమ్ము కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పహల్గాంలో ఉగ్రవాదులు పంజా విసిరారని పర్యాటకుల పై జరిగిన కాల్పుల ఘటనలో 20 మందికి పైగా దుర్మరణం పాలయ్యారని,ఎంతోమంది అమాయక పర్యాటకులు గాయపడ్డారు ఖబర్దార్ ఉగ్రవాదుల్లారా అంటూ బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు చాకలి బందయ్య హెచ్చరించారు.బుధవారం రోజున ఓ ప్రకటనలో బందయ్య మాట్లాడుతూ ఉగ్రవాదుల దుశ్చర్య తో ఒక్కసారిగా భయాందోళనలు నిలుపుకున్నయని పేర్కొన్నారు.పాహాల్గంలోని పైసరన్ వ్యాలీ ఎగువ ప్రాంతంలోని ఒక పర్యాటక రిసార్ట్ వద్ద ఈ దాడి జరిగిందని ఈ ప్రాంతానికి కేవలం కాలినడక లేదా ఉరల ద్వారా మాత్రమే చేరుకునే వీలుంటుంది అన్నారు.ఇలాంటి ప్రాంతంలో పర్యాటకులను లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు సైనిక తరహా దుస్తుల్లో వచ్చిన దుండగులు ఈ దాడికి తెగించారని, పర్యాటకులను లక్ష్యంగా చేసుకొని పక్కా ప్రణాళికతోనే ఈ దాడికి పాల్పడ్డారని చాకలి బందయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆదరణ సేవ ఫౌండేషన్ లో జ్ఞాపకార్థం సందర్భంగా అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు








మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ నందు కీర్తిశేషులు కర్రీ శ్రీనివాస్ రావు జ్ఞాపకార్థం సందర్భంగా వారికి సతీమణి రాజ్యలక్ష్మి వారి కుమార్తె లావణ్య కుమారుడు కర్రీ తిరుమలేశ్వర్రావు సహకారంతో ఈరోజు వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి భోజనం అందజేసిన తిరుమలేశ్ రావు కి మరియు కుటుంబ సభ్యులకి ప్రత్యేక ధన్యవాదాలు శ్రీనివాసరావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

# మల్దకల్ లో బాల్య వివాహాలను నివారించడం, బాల కార్మికులను నిర్మూలించడంపై అవగాహన కార్యక్రమం

మల్దకల్ (ఏప్రిల్ 23 జోగులాంబ గద్వాల జిల్లా



మల్దకల్ మండల కేంద్రము దశమి కట్ట దగ్గర బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఆధ్వర్యంలో బాల్య వివాహాలను నివారించడం, బాల కార్మికులను నిర్మూలించడం మరియు రక్త హీనత, పౌష్టికాహారం పై మరియు వివిధ హింసల నుండి పిల్లలను రక్షించడం పై ఆట పాటలతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఒ హేమలత మాట్లాడుతూ.. బాలలందరు శ్వేతాయుత వాతావరణం లో పెరగాలని, చిన్న వయస్సులో పెళ్ళిలు చేయడం చట్ట రీత్యా నేరమని, బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే సమస్యలు, నష్టాలు గురించి అవగాహన కల్పించారు, మరియు బాల కార్మిక వ్యవస్థ వలన పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని అందుకే పిల్లలను బడికి క్రమం తప్పకుండా హాజరు అయ్యేలా చేయాలని తల్లితండ్రులకు సూచించారు. 1000 రోజుల పోషణ మాసము లో భాగంగా మంచి పౌష్టికాహారం గల ఆహారం తీసుకోవాలని బయట ఫుడ్ కి దూరంగా ఉండాలని చెప్పారు. మరియు కళాకారులు ఆటపాటలతో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీపీఎస్ కౌన్సిలర్ సురేష్, ఓఆర్ డబ్ల్యు ప్రకాష్, సూపర్వైజర్లు నాగరాణి, యామిని, సంధ్, యసాంస్కృతిక సారథి కళాకారులు కృష్ణ, ప్రసాద్, హజరత్, కేశవులు, స్వామి, భూపతి, హెడ్ కానిస్టేబుల్ గోపాల్, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, కిషోర బాలికలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .

# విద్యార్థులకు ప్రోగ్రెస్ అందజేత

టీజీసెట్ – 5వ తరగతి గురుకుల పాఠశాలకు ఎంపికైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఘనంగా సన్మానం.
ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్ కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్:





వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్ అధ్యక్షతన తల్లిదండ్రుల సమావేశం నిర్వహించినారు. అదేవిధంగా టీజీసెట్ –2025 5వ తరగతి గురుకుల పాఠశాలకు ఎంపికైన విద్యార్థులను ఘనంగా సన్మానించడం జరిగింది. పాఠశాలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డ్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోస్గి భారతమ్మ చైర్మన్ అమ్మ ఆదర్శ పాఠశాల,పోలేపల్లి చంద్రయ్య మాజీ సర్పంచ్,కోస్గి అమృతయ్య మండల కాంగ్రెస్ నాయకులు, బెందుర్ రాములు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు, పుట్టపాటి శ్రీశైలం ఆర్మీ జవాన్, నంచర్ల నర్సింలు దంపతులు,బొల్లు కేశవులు,కోస్గి వెంకటేష్ గౌడ్ దంపతులు,దానగాళ్ల రాజు,కోస్గి మొగులయ్య,పర్వతపురం పెద్ద అంజయ్య,కొండ కిష్టయ్య,కొండ అనంతయ్య,మట్టం రాములు, బొల్లు బాలయ్య,అనంతయ్య, లింగంపల్లి రమేష్,దానగాళ్ల హన్మమ్మ,దానగాళ్ల మాధవి,కోస్గి లక్ష్మమ్మ,నంచర్ల అనంతమ్మ, లింగంపల్లి పావని, ఉపాధ్యాయులు శ్రీనివాస్, దస్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా గొంతుక కవి శీర్షిక

ప్రపంచ పుస్తకదినోత్సవం

పుస్తకం హస్త భూషణం
మస్తకం తో పనిలేదు!
గూగుల్ ఉంది కదా!
అడిగితే గ్లోబల్ నాలెడ్జ్!
పుస్తకాలు, గురువులు
పనిలేని రోజులొచ్చాయి
గ్రంధాలయం అంటే
వెళ్ళేవాళ్ళున్నారా?
సెల్ ఫోన్ ఉంటేచాలు
ప్రపంచం అరచేతిలో!.
ప్రపంచ పుస్తకం
ఏమైపోతుందో కదా!
మార్క్స్,అంబేద్కర్ లు
రోజుకు ఇరవై గంటలు
పుస్తకాలే ప్రపంచం!
అలాంటివాళ్ళు ఎక్కడ?
పుస్తకం ఒక వ్యసనం
ఇప్పుడు వ్యస్తమైంది!
ఇంటికొక లైబ్రరీ!
ఆపుస్తకాలనేంచెయ్యాలి?
పఠనం రుచి తెలిని
సతీమణులుంటే
ఆ పుస్తకాలన్నీ
అటకెక్కి పోతాయి!
అంతకీ కాకపోతే
పాత పేపర్ల వాడికే!
ఇంకెవరున్నారు!
పుస్తకమా!ఎంత దుర్గతి!
కందుకూరి అంటాడు
పుస్తకం కొనుక్కోమని!
'కొని' చదివేవాళ్ళా!
రోజులు మారాయి!
పుస్తకాలతో పనిలేని
రోజులొచ్చేసాయి!
దానిపేరు టెక్నాలజీ!
ముందు ముందు ఇంకా!
రోజులు ఎలామారినా!
పుస్తకమా!నమస్తే!
నువ్వే లేకపోతే
గూగుల్ మాత్రం ఎక్కడ?

ఘంటసాల పెంటయ్య కుల్కచర్ల,
చరవాణి :9704869335.





# భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ తెల్లం జితేష్.వి.పాటిల్

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో రాహుల్ విద్యాలయం కళాభవన్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం – 2025 అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు రైతులకు అవగాహన కొరకు ఏర్పాటుచేసిన యొక్క సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ భూమి హక్కులు భద్రం, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం ప్రజాపాలనలో చారిత్రక మార్పు ఇది రాష్ట్ర ప్రజలందరికీ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ యువగళం

– జాడి రాజేందర్, కాంగ్రెస్ చెన్నూరు నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి
ప్రజాగొంతుక: ఏప్రిల్ 23 :చెన్నూరు

చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ఆశయ సాధనలో భాగంగా నిరుపేదలకు ఎల్లవేళలా కాంగ్రెస్ యువగళం అండగా ఉంటుందని కాంగ్రెస్ చెన్నూరు నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి జాడి రాజేందర్ అన్నారు. ఇటీవలే గుండె పోటుతో మరణించిన సెగ్గం రాజయ్య అనే కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్నారని, ఆయన బాటలోనే నడుస్తూ ఎమ్మెల్యే వివేక్ ఆదేశానుసారం రాజయ్య కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేయడం జరిగిందని, రానున్న రోజులోనూ వివేక్ యువగళ సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు సొదారి రాజబాపు, ఉపాధ్యక్షుడు జాడి ప్రేమ్ చంద్, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు దూనె పోచం, యువ నాయకులు జాడి శ్రావణ్, స్వామి దాస్, బన్నీ, రాజబాపు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# నూతనవధూవరులనుఆశీర్వదించిన సహారా యూత్ సభ్యులు

ప్రజాగొంతుక (పాపన్నపేట ఏప్రిల్ 23)





మండల కేంద్రమైన పాపన్నపేట లో సహారా యూత్ మాజీ అధ్యక్షులు, పాపన్నపేట గ్రామపంచాయతీ మాజీ మాజీ వార్డ్ మెంబర్ నాయకోటి శ్రీనివాస్ వివాహంలో సహారా యూత్ సభ్యులు మరియు గ్రామ ప్రజాప్రతినిధులు పెద్దలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో స్నేహితులు సహారా యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా కుర్తివాడ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం

– ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు
– అభినందించిన ఎంఈఓ ప్రతాప్ రెడ్డి
ప్రజా గొంతుక(పాపన్నపేట ఏప్రిల్23)

మండల పరిధిలోని కుర్తివాడలో ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవంలో చిన్నారి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేసిన తీరు అందరినీ ఆకట్టుకుంది. మంగళవారం సాయంత్రం గ్రామంలో బతుకమ్మ, బోనాలతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పాఠశాలకు చేరుకొని పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆడి పాడి తల్లిదండ్రులకు, అతిథులకు మరియు గ్రామస్తులకు కనువిందు చేశారు. ఎంతో ఉత్సాహంగా కొనసాగిన ఈ కార్యక్రమం ఆద్యంతం రంగులమయంగా, కనులవిందుగా కొనసాగింది. సాంస్కృతిక కార్యక్రమాలు హోరెత్తించాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ సర్కారు బడుల్లో నాణ్యమైన విద్య అందుతుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయుల చేత బోధన జరుగుతుందన్నారు. కుర్తివాడ మంచి మేధావులు ఉన్న గ్రామం అన్నారు. విద్యార్థులు చక్కని ప్రదర్శన కనబరిచారని అభినందించారు. కార్యక్రమం అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేఘ్యా నాయక్ ఆధ్వర్యంలో అతిథులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు, నవీన్, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పాఠశాల సిబ్బంది జనార్ధన్, శ్రీనివాస్, మల్లేశం, లావణ్య, స్వప్న,గ్రామ పెద్దలు,యువజన నాయకులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం

మహమ్మదాబాద్ ఏప్రిల్ 23 ప్రజా గొంతుక న్యూస్



మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం చిన్నాయపల్లి గ్రామ పంచాయతీ దాదాపు 26చెంచు కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ చేసిన మహమ్మదాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే యం నారాయణ. టి పి సి సి ఆర్గనైజేషన్ సెక్రెటరీ రాములు సార్,డిసిసి ఉపాధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పవన్ కుమార్ మాజీ కోఆప్షన్ రహీం,,ఇసాబ్రవి,, మాజీ సర్పంచ్ రామ్ లాల్ ఎంపిటిసి గోపాల్, హౌసింగ్ డి ఈ పుష్పలత, పంచాయతీ సెక్రెటరీ ఆంజనేయులు,ఇందిరమ్మ ఇళ్లు కమిటీ సభ్యులు రవిందర్,రాము, నర్సింహులు,ఆంజనేయులు కాంట్రాక్టు శ్రీనివాస్ గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు

# పహల్గాం ఘటన అత్యంత బాధాకరం

– ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించాలి– కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలి
– మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి
– బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్
షాద్‌నగర్, ఏప్రిల్ 23 (ప్రజా గొంతుక)



పహల్గాం ఉగ్రదాడిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ స్పందించారు."అమాయక పర్యాటకులపై విచక్షణలేని కాల్పులు జరిపిన ఉగ్రవాదుల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇది కేవలం హత్య కాదు... దేశ ఐక్యతపై నేరుగా దాడి" అని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడిలో దాదాపు 30 మంది ప్రాణాలు కోల్పోయినట్టు సమాచారం అందిందని చెప్పారు. "కాశ్మీర్‌లో ఉగ్రవాద సంస్థలను ఏరివేయాల్సిన అవసరం ఇప్పుడు మరింతగా ఉంది. కేంద్రం తక్షణ చర్యలు చేపట్టాలి," అని డిమాండ్ చేశారు."దేశంలో మతాల మధ్య చిచ్చు పెడతారని భావించి, ఉగ్రవాదులు విదేశీ శక్తుల చేతుల్లో కుట్రలకు పాల్పడుతున్నట్టు అనిపిస్తోంది. ఇది దేశ సౌభ్రాతృత్వాన్ని గాయపర్చే ప్రయత్నం. కానీ, ఉగ్రవాదులు ఎంత ప్రయత్నించినా భారతీయుల ఐక్యతను చెరగలేరు" అని స్పష్టం చేశారు."ఇలాంటి దుశ్చర్యలను చూస్తూ కేంద్ర ప్రభుత్వం ఊరుకోకూడదు. ఉగ్రవాదాన్ని సమూలంగా తుడిచిపెట్టాల్సిన సమయం ఇది. దేశ భద్రత కోసం, ప్రజల ప్రాణాల కోసం గట్టి నిర్ణయాలు అవసరం" అని ప్రదీప్ కుమార్ స్పష్టం చేశారు."మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఇలాంటి సమయంలో ప్రతి పౌరుడు దేశానికి అండగా నిలవాలి. ఉగ్రవాద నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి" అని పిలుపునిచ్చారు.



# రసాయన ఎరువులు పురుగుమందు వాడకలు తగ్గించాలి

ప్రజా గొంతుక ఏప్రిల్ 23 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

ములకలపల్లి:మండలం కొమ్మగూడెం గ్రామంలో గుడ్ షెప్పర్డ్ సిస్టర్స్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన సమావేశంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మనోహర్ మరియు రమేష్ పాల్గొని మాట్లాడారు.రైతులకు సేంద్రీయ వ్యవసాయం ప్రాముఖ్యతను వివరించారు.రసాయన ఎరువులు,పురుగుమందుల వాడకాన్ని తగ్గించి ప్రకృతితో అనుసంధానమైన సాగు పద్ధతులు తీసుకుంటే,నేల ఆరోగ్యం మెరుగవుతుందని తెలియజేశారు.సేంద్రీయ పద్ధతుల ద్వారా పంటల నాణ్యత పెరగడంతో పాటు,ఆరోగ్యానికి హానికరం కాని భక్ష్య పదార్థాలు ఉత్పత్తి చేయవచ్చని వివరించారు.నేల ఆరోగ్యాన్ని కాపాడడం ఎంత ముఖ్యమో వివరించారు.మృత్తికా ఆరోగ్యాన్ని నిర్ధారించేందుకు మట్టికి భూసార పరీక్ష చేయించుకోవడం అత్యవసరం అని చెప్పారు.మట్టిలో పోషకతత్వాలు,ఎరువుల అవసరాలు తెలిసిన తర్వాతనే సరైన పంట నిర్వహణ చేయడం వల్ల ఉత్పాదకత పెరుగుతుందని రైతులకు సూచించారు.రైతులు తమ పొలాల్లో జీవామృతం,ఘనజీవామృతం,ఆకుపచ్చ ఎరువులు,వరుస పంటలు వాడాలని సూచించారు. మట్టిలో జీవక్రియలు మెరుగుపడేందుకు పాడి పశువుల ఆధారిత ఉత్పత్తుల వాడకాన్ని ప్రోత్సహించారు.ప్రభుత్వం అందజేస్తున్న మట్టి పరీక్షలు,సాయాల గురించి వివరించారు.ఈ కార్యక్రమం రైతులలో సేంద్రీయ వ్యవసాయం మరియు మట్టి ఆరోగ్యం పట్ల ఆసక్తిని పెంచింది.పలువురు రైతులు తమ పొలాల్లో ఈ సుస్థిర వ్యవసాయ పద్ధతులు అమలు చేయాలని తెలియజేశారు.కార్యక్రమంలో సిస్టర్ నిర్మల,సాగర్ మరియు సుజాత మహిళా రైతులు పాల్గొన్నారు.

# ఉగ్ర దాడుల్లో జమ్ము కాశ్మీర్ పర్యాటకుల మరణం పట్ల...

దిగ్భ్రాంతి.. సంతాపం. వ్యక్తం చేసిన జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ సంఘం, అధ్యక్షుడు మరియు ఉపాధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు (అంజి), మరియు కేఎన్ఆర్ నరసింహ, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (ప్రజా గొంతుక):





టెర్రరిస్టుల దాడిని తీవ్రంగా ఖండించిన గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు ఉపాధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు (అంజి), మరియు ఏఎన్ఆర్నరసింహ ఇటువంటి కిరాతక చర్యలు భారత ప్రజల సమైక్యతను, ధైర్యాన్ని ఎన్నటికీ దెబ్బతీయలేవు.ఈ దాడికి బాధ్యత వహిస్తున్న ఉగ్రవాద సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరూతున్నము .దేశ ప్రజల ఐక్యతకు తెలంగాణ ప్రభుత్వంతో పాటు అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు రాజకీయ పార్టీల నాయకులు తోడ్పాటుగా కలవాలని గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు ఉపాధ్యక్షుడు అన్నారు.జమ్ము కాశ్మీర్ పహేల్గావ్ లో ఉగ్రవాదుల దాడిలో పలువురు పర్యాటకుల మరణం పట్ల గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు ఉపాధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు (అంజి), కేఎన్ఆర్ నరసింహ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, సంతాపం ప్రకటిం చారు.పలు ప్రాంతాల నుండి కాశ్మీర్ సందర్శనకు వచ్చిన వారిలో 27 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్య అని విచారం వ్యక్తం చేశారు. తీవ్రవాదుల చర్యను కొత్తపల్లి ఆంజనేయులు (అంజి), కేఎన్ఆర్ నరసింహ ఖండించారు. మరణించిన వారి కుటుంబాలను ఆదుకుని అండగా నిలవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలనీ కొత్తపల్లి ఆంజనేయులు (అంజి)కేఎన్ఆర్ నరసింహగద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు ఉపాధ్యక్షుడు కేంద్రాన్ని కోరారు.

# కె.ఎల్.ఆర్. జన్మదినం సందర్భంగా సరుకులు, బట్టల పంపిణీ

ప్రజాగొంతుక న్యూస్ ఏప్రిల్ 23, జవహర్ నగర్.





మేడ్చల్ జిల్లా, జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు టి.కాలేషా, షర్మిల దంపతుల ఆధ్వర్యంలో 69వ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేశారు . జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల బడుగు బలహీన వర్గాల, ఆశాజ్యోతి ప్రియతమ నాయకుడు, మేడ్చల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు, ప్రస్తుతం మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, సామాజిక స్పృహ కలిగిన మహెూన్నతమైన వ్యక్తి కిచ్చన్న లక్ష్మారెడ్డి 69వ జన్మదినాన్ని టి.కాలేషా, షర్మీల దంపతులు సామాన్య పేద, మద్య తరగతి ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. జవహర్ నగర్ ముస్లిం కమిటీ కార్యదర్శి, కాంగ్రెస్ ( ఐ ) పార్టీ నాయకుడు టి.కాలేష, అతని సతీమణి షర్మిల ఆధ్వర్యంలో సామాన్య పేద, మధ్య తరగతి ప్రజలకు నిత్యవసర సరుకులతోపాటు ఉచితంగా బట్టలను పంపిణీ చేశారు. కేక్ కట్ చేయించి, కె.ఎల్.ఆర్. కు 69 వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టి, కె.ఎల్. ఆర్. ఆయు ఆరోగ్యాలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని హాజరైన మహిళలు, వృద్దులు దీవించారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ సుక్కమ్మ బస్తీలోని తమ నివాసంలో ఈ కార్యక్రమం జరిపేయమని తెలిపారు. మృదు స్వభావి, స్నేహశీలి, పీడిత వర్గాల ఆశాజ్యోతి కే.ఎల్.ఆర్. కష్టించే వాడికే తినే హక్కు ఉంటుందనే కె.ఎల్.ఆర్. ఆలోచనకు అభిమానిగా మారానని అందుకే ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఆయన పుట్టినరోజును తన కుటుంబ సభ్యులతో జరుపుకోవడం ఆనవాయితీగా మారిందని, ఈరోజు తమ ఇంటిల్లి పాదికి పండుగ రోజని టీ.కాలేష గుర్తు చేశారు. ఆయన రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదగాలని కోరారు. మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండేటట్లు ప్రజల ఆదరణ అభిమానం, వారి ఆశిస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ నివాసులతోపాటు, పేద మహిళలు, వృద్దులు, కుటుంబ సభ్యులలో షేక్ ముర్తుజా హైదర్, షేక్ అజ్మతుల్ హైదర్, నూరులైన్ ఫాతిమా, బి. సాధన బేగం తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో మెగా జాబ్ మేళా విజయవంతం

4500 మందికి పైగా యువత పాల్గొనగా... 500 మందికి పైగా ఉద్యోగాల్లో చేరిక
వందకు పైగా ప్రముఖ కంపెనీల పాల్గొనింపు సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ
శంషాబాద్, ఏప్రిల్ 23 (ప్రజా గొంతుక)






శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నాడు రాజ్ మహల్ ఫంక్షన్ హాల్‌లో మెగా జాబ్ మేళా ఘనంగా నిర్వహించబడింది. ఈ జాబ్ మేళాలో దాదాపు 4500 మంది యువత పాల్గొనగా, 100కు పైగా ప్రముఖ కంపెనీలు ఉద్యోగ అవకాశాలతో ముందుకు వచ్చాయి.ఈ సందర్భంగా కందకట్ల సిద్దు రెడ్డి మాట్లాడుతూ,"నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే నా ముఖ్య లక్ష్యం. పుట్టిన భూమికి ఋణం తీర్చుకునే క్రమంలో భాగంగా ఈ జాబ్ మేళాను నిర్వహించాను. 500 మందికి పైగా యువత ఉద్యోగాల్లో చేరడం చూసి ఎంతో ఆనందంగా ఉంది," అని తెలిపారు."ఉద్యోగం రాని వారు నిరుత్సాహపడకుండా మళ్లీ ప్రయత్నించాలి. భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు కల్పించేందుకు మరో జాబ్ మేళా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నాను," అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,"సిద్దు రెడ్డి చేస్తున్న సామాజిక సేవ అభినందనీయం. గతంలో పాలమాకుల పాఠశాలలో ఆయన చేసిన సేవలు అందరికీ తెలియాలి. పాఠశాలకు అవసరమైన వసతులు కల్పించి, విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చారు. ఆయన సేవలు మరింత మందికి ఆదర్శంగా నిలుస్తాయి," అని ప్రశంసించారు.జాబ్ మేళా విజయవంతంగా నిర్వహించడంతో శంషాబాద్ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. "ఇలాంటి కార్యక్రమాలు నిరుద్యోగ యువతకు ఆశ కలిగిస్తాయి," అని పలువురు అభిప్రాయపడ్డారు.

# అరాచక శక్తులను అంతం చేద్దాం

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 23/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (చుంచుపల్లి




)ఉగ్రవాదానికి, మతోన్మాదానికి మానవత్వంతో సంబంధం ఉండదని ఇలాంటి వ్యవస్థను కూకటి వేళ్ళతో పెకిలించవలసిన అవసరం ఎంతైనా ఉందని లేకపోతే భవిష్యత్తులో అనర్థాలు జరిగే అవకాశం ఉందని రుద్రంపూర్ ముస్లిం మత పెద్దలు అన్నారు. బుధవారం చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీ పరిధిలోని మసిదే – ఏబి క్యూబాలో మధ్యాహ్నం నమాజ్ అనంతరం మంగళవారం జమ్మూ కాశ్మీర్ లో ని పహల్గాం లో టూరిస్టుల పై ఉగ్రవాదులు దాడి చేసి చంపడం దారుణం అని చాలా బాధాకరమైన విషయం అని అన్నారు.ఇలాంటి దారుణానికి కులం, మతం తో ఎలాంటి సంబంధం లేదని, ఇలాంటి దుర్మార్గులను కఠినం గా శిక్షించాలని కోరారు.ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడల్లా ముస్లింలతో, ఇస్లాం తో ముడిపెట్టి చేతులు దులుపుకోవడం ప్రభుత్వానికి పరిపాటి అయిపోయింది. ఖురాన్ లో అల్లాహ్ ఒక మనిషి ప్రాణాన్ని తీయడం యావత్ మానవాళి ప్రాణం తీసినట్లు అని, ఒక మనిషి ప్రాణం కాపాడితే యావత్ మానవాళి ప్రాణం కాపాడినట్లు అని హితబోధ చేశాడు. అంతటి గొప్ప మతంలో హింస ఎక్కడ తావు లేదని వారు అన్నారు.ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మేరుగైన వైద్యం అందించాలని కోరారు. స్వార్థ రాజకీయాలకు స్వస్తి పలికి కులమతాల మధ్య శాంతి సామరస్యం కోసం, కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ రఫీ, షేక్ సోనీ సాహెబ్, ఆలం, నవాజిస్, షమీం, ఖాసీం, మదర్ సాబ్, మహమ్మద్ ఉమర్, రఫీ, సలీం, ఆసిఫ్, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు

# యుగాలు మారినా-మృగత్వం మారదా?

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జె.ప్రేమ్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-



అప్పుడెప్పుడో మధ్యయుగాలలో మతపరమైన యుద్ధాలు ,రజాకర్ల కాలంలో మతపరమైన దారుణ మారణకాండ చెలరేగిందని చరిత్రలో చదివామని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జె.ప్రేమ్ అన్నారు. ఆధునిక యుగం ప్రజాస్వామ్య యుగం. మానవులు ఎన్నో పోరాటాలు చేసి హక్కులను సాధించుకున్నారు. ఆ హక్కులలో ఎవరికి నచ్చిన మతాన్ని వారు పాటించడానికి మత స్వాతంత్రపు హక్కు కూడా ఉన్నది. కానీ అలాంటి వాటిని లెక్కచేయకుండా ఉగ్రవాదులై ఉన్మత్తులై అమాయకులైన ప్రజలను అంతమొందించడం అడపాదడపా జరుగుతూనే వున్నది.తమ మతం పట్ల తమకు ఎలాంటి గౌరవ మర్యాదలు ఉంటాయో ఇతరులకు కూడా అలాంటి గౌరవ మర్యాదలు ఉంటాయని అందరూ అర్థం చేసుకొని పరమత సహనాన్ని కలిగి ఉండడం నేటి మానవ ధర్మం . మానవత్వాన్ని మంటగలిపి హత్యాకాండను కొనసాగించడం ఇంకా నా ఇకపై చెల్లదు .దీనిని సభ్య సమాజం ఒప్పదు. పహల్గామ్ లో జరిగిన సంఘటన అత్యంత బాధాకరం ముష్కరముతా చేతిలో మృతి చెందిన అమరవీరులకు గాయపడిన వారి కుటుంబాలకు నా యొక్క ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం భారత ప్రజల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ,అట్టి చర్యలకి సంపూర్ణ ప్రజా మద్దతు ఉంటుందని ,బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొని వారిని ఓదార్చాలిని ,ప్రజలకు భద్రతపై నమ్మకం కలిగించాలని కోరారు.

# చికిత్స పొందుతూ యువకుడు మృతి...

ప్రజాగొంతుక (పాపన్నపేట ఏప్రిల్ 23)



ఒంటిపై పెట్రోల్ పోసుకొని గాయాలతో చికిత్స పొందుతూ ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కొడుపాక గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది.ఏఎస్సై సంగన్న కథనం ప్రకారం...గ్రామానికి చెందిన అవుసుల శ్రీకాంత్ (24) స్వర్ణకారుడుగా పని చేస్తు కుటుంబాన్ని పోషిస్తున్నాడు.ఈ నెల 21న రాత్రి ఇంట్లో భార్య, తల్లికి మధ్య సంసార విషయంలో చిన్నపాటి గొడవ చోటు చేసుకుంది.ఇద్దరిని ఏమి అనలేక మనస్తాపం చెందిన శ్రీకాంత్ వంటింట్లోకి వెళ్లి అక్కడ ఉన్న పెట్రోల్ ను ఒంటిపై పోసుకొని నిప్పంటించుకున్నాడు.వెంటనే గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించి అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు.మృతుడి భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

# పట్టుదలతో చదివి ఇంటర్‌లో మెరిసిన విద్యార్థి

470కి 467 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన పి. సత్య షీలా రెడ్డి తొమ్మిది రేకుల గ్రామానికి గర్వకారణంగా నిలిచిన యువ ప్రతిభావంతుడు
కేశంపేట, ఏప్రిల్ 23 (మన సాక్షి గొంతుక):




పట్టుదల, కృషి, మరియు లక్ష్యసాధనకి నిదర్శనంగా నిలిచిన విద్యార్థి పి. సత్య షీలా రెడ్డి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో అసాధారణ ప్రతిభను ప్రదర్శిస్తూ 470కి 467 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ సాధించి, తన స్వగ్రామమైన తొమ్మిది రేకులకు గర్వకారణంగా నిలిచాడు.ఎంపీసీ గ్రూపులో ఈ అద్భుత విజయాన్ని సాధించిన సత్య షీలా రెడ్డి, పంది రంగారెడ్డి మనుమడు కాగా, పంది రామ్ రెడ్డి %-% శ్రీదేవి దంపతుల కుమారుడు. అతని విజయం గ్రామంలో ఉత్సాహాన్ని నింపింది.గ్రామస్తులు, బంధువులు, ఉపాధ్యాయులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ, "సత్య షీలా రెడ్డి మరింత ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో ఎదగాలి" అని ఆకాంక్షిస్తున్నారు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు అతనిపై గర్వం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.విద్యారంగంలో ఇలా మెరుగైన ప్రతిభ చూపించి, గ్రామానికి పేరు తెచ్చిన పి. సత్య షీలా రెడ్డికు ప్రతీ ఒక్కరూ భవిష్యత్తులో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నారు.

# రైతు మహోత్సవం లో పాల్గొన్న. అధికారులు. రైతులు

ప్రజగొంతుక. ప్రతినిధి. కామారెడ్డి. కరుణాకర్.




రైతు మహోత్సవ కార్యక్రమానికి తరలి వెళ్తున్న రైతులు అధికారులు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రైతు మహోత్సవ కార్యక్రమం కిసాన్ మేళా తేదీ 21, 22, 23 నిజామాబాద్ గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల గ్రౌండ్ లో జరిగింది ఇట్టి కార్యక్రమానికి రామారెడ్డి మండలం నుండి వివిధ గ్రామాల రైతులు మద్దికుంట అన్నారం కన్నాపూర్ పోసానిపేట్ సుమారుగా 150 రైతులు ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది. రైతులు ఈ కార్యక్రమంలో వ్యవసాయానికి సంబంధించిన అన్ని రకాల 150 స్టాళ్లను సందర్శించారు వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య శాఖ, వ్యవసాయ అనుబంధ రుణాలైనా బ్యాంకులు ఎఫ్.పి.ఓలు, స్టార్ట్ అప్ కంపెనీలు వ్యవసాయ సంబంధిత స్టాళ్లను ఏర్పాటు చేశారు రైతులకు ఉపయోగపడే అన్ని రకాల స్టాళ్లను సందర్శించి రైతులు హర్షం వ్యక్తం చేశారు ఇలాంటి కిసాన్ మేలా కార్యక్రమాన్ని సందర్శించడం రైతులకు చాలా ఉపయోగకరమని తెలియజేశారు



# తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం..

ప్రజా గొంతుక న్యూస్//నర్మెట్ట

మండలంలోని బొమ్మకు ర్ బుధవారం రోజున ఎంపీపీఎస్ రాళ్లబాయి తండా ప్రాథమిక పాఠశాల ఆవరణలో (పిటిఎం) సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుడు ఎం వీరన్న గారు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. హెడ్మాస్టర్ బి ఉప్పలయ్య మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరం ముగింపు సందర్భంగా విద్యార్థులందరూ తల్లిదండ్రులకు అనుగుణంగా మెలుగుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ ఎండల్లో తిరగకుండా ఇంట్లోనే ఉంటూ ఆట వస్తువులతో ఆడుకుంటూ మరియు వార్తాపత్రికలు చదువుతూ, చిన్నచిన్న కథలు చదువుతూ, టీవీ వార్తలు చూస్తూ సెలవులను ఉపయోగించుకోవాల్సిందిగా చెప్పారు. చెరువుల్లోకి బావుల్లోకి ఈతలకు వెళ్లకూడదని తెలియజేశారు. తర్వాత విద్యార్థుల తల్లిదండ్రులతోటి ప్రోగ్రెస్ కార్డ్స్ ఇవ్వడమైనది.ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు కిష్టయ్య , భీమ్ సింగ్ , తిరుపతి , రమేష్ , కనకయ్య , మోహన్ , ఆంజనేయులు మరియు ప్రియాంక గారు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదుల చేతిలో చంపబడ్డ హిందువుల కోసం క్యాండిల్ ర్యాలీ తీసిన భారతీయ జనతా పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్ :

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ స్థానిక సూపర్ బజార్ సెంటర్లో నిన్న ఏదైతే జమ్మూ కాశ్మీర్లో హిందువులపై జరిగినటువంటి ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారికి కొవ్వొత్తుల దీపాలతో ర్యాలీగా వెళ్లి వారికి నివాళులు అర్పించడం జరిగింది వారి ఆత్మ శాంతి కలగాలని కోరుకుంటూ రెండు నిమిషాల మౌనం పాటించడం జరిగింది





# గురుకుల సీటు సాధించిన విద్యార్థులకు , ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్, చిన్నంబావి ప్రతినిధి, ఏప్రిల్ 23:%-

% చిన్నంబావి మండలంలోని గడ బస్వాపురం గ్రామంలో మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ఘనంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరికీ ఆన్లైన్ ప్రోగ్రేస్ కార్డ్స్ పంపిణీ చేశారు.అనంతరం 4వ తరగతిలో దీక్షిక, విశాల్ రాజ్ కుమార్, మోహిత్ నాయుడు, కార్తీక్,లు గురుకుల సీటు సాధించిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు ఘనంగా తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ప్రగతికి కృషి చేసినటువంటి ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు సన్మానం చేయడం జరిగింది. ఈ పేరేంట్ టీచర్ మీటింగ్ కి విద్యార్థుల తల్లిదండ్రులు,మాజీ సర్పంచ్ మండడి సత్య రాణి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల కాల్పుల వెనుక పాకిస్తాన్ కుట్ర

ఓం చౌరస్తాలో కొవ్వత్తుల ర్యాలీ విశ్వహిందూ పరిషత్ నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర శర్మ
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-




భారత పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిగిన ఘటనలో దాని వెనుక పాకిస్తాన్ హస్తము ఉందని విశ్వహిందూ పరిషత్ నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర శర్మ స్పష్టం చేశారు. పట్టణంలో బుధవారం రాత్రి కాశ్మీర్ లో ఉగ్ర దాడిని నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్, హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఓం చౌరస్తా లో కోతుల ర్యాలీ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశ్వహిందూ పరిషత్ నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర శర్మ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాశ్మీర్ లో జరిగినటువంటి టెర్రరిస్ట్ దాడిలో దాదాపు 30 మంది యాత్రికులు మరణించడం చాలా బాధాకరం అని ఆయన అన్నారు. గత 5రోజుల క్రితమే పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ మునీర్ పాకిస్తాన్ ఓవర్సీస్ సమ్మెట్ స్టేట్ మెంట్ చూస్తే భారతదేశాన్ని ఏ విదంగా అస్థిరపర్చాలని కుట్ర కనబడుతుందన్నారు. హిందువులు, ముస్లింలు కలిసి ఉండలేరు అని పాకిస్తాన్ లో అన్న మాటలను ఈనాడు కాశ్మీర్ లో టెర్రరిస్ట్ దాడుల ద్వారా రుజువు చేయాలని చూస్తున్నారన్నారు. కాబట్టి భారతదేశ ప్రజలందరు ఖండించాల్సిన అవసరం వచ్చిందన్నారు. "బటేంగే తో కటేంగే" అనేది ఇవాలా నిజం అని యాత్రికులను ఏ మతం అని అడిగి మరి చంపడం ద్వారా హిందూ ముస్లింల మధ్య ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని కుట్ర కనబడుతుందన్నారు. కాబట్టి పాకిస్తాన్ లాంటి శక్తులు మన దేశాన్ని మతాల పేరు మీద విభజించాలని చూస్తే మన దేశంలో ఉన్న శత్రువులు కులాల పేరు మీద విభజించాలని చూస్తున్నారు కాబట్టి భారతీయులు గమనించాలని, దీనికి నిరసనగా,బెంగాల్ దాడులకు నిరసనగా అచ్చంపేట పట్టణంలో బుధవారం రాత్రి కొవ్వత్తుల ర్యాలీ కార్యక్రమం విశ్వహిందూ పరిషత్, హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు.కావున పార్టీలకు అతీతంగా, కుల మతాలకు అతీతంగా భారతీయులం అందరూ పాల్గొని ఘన నివాళులు అర్పించారన్నారు.

# సుల్తానాబాద్ లో ఏసీబీకి చిక్కిన ఇద్దరు ఉద్యోగులు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



లంచగొండి అధికారులు మరోసారి ఏసీబీ వలలో చిక్కారు. బుధవారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఎస్సారెస్పీ కార్యాలయంలో ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి 20వేల రూపాయల లంచం తీసుకుంటుండగా సుల్తానాబాద్ ఎస్సారెస్పీ డివిజన్ సిక్స్ సూపరింటెండెంట్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ సురేష్ లు పట్టుబడ్డారు అదే కార్యాలయంలో పనిచేస్తున్న ఇజాజ్ సిక్ లీవ్ పెట్టగా, అది ధ్రువీకరించేందుకు 20వేల రూపాయలు లంచం అడగ్గా బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఈ మేరకు దాడులు నిర్వహించి ఇద్దరు అధికారులను అదుపులోకి తీసుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ తెలియజేశారు.

# ఆటో డ్రైవర్ కూతురు కాలేజీ ఫస్ట్

ప్రజా గొంతుక ఏప్రిల్ 23 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



ములకలపల్లి:ములకలపల్లి కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల విద్యార్థిని కీసరి హాసిని.ఒకేషనల్ గ్రూప్ ఎం పి హెచ్ డబ్ల్యు మొదటి సంవత్సరం లో మంగళవారం నాడు విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాలలో ములకలపల్లి కస్తూర్బా కళాశాలలో ప్రథమ స్థానం గా నిలిచింది.ములకలపల్లి మండలంలో మొగరాలగుప్ప గ్రామానికి చెందిన కీసరి బాబురావు,అరుణ దంపతుల కూతురు. బాబురావు వృత్తి ఆటో నడుపుతూ జీవనం సాగిస్తారు.వీరి కూతురు కస్తూరిబా ములకలపల్లి కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 487/500 మార్కులు సాధించి ములకలపల్లి కస్తూర్బా విద్యాలయంలో కాలేజీ మొదటి స్థానములో నిలిచింది.

# పహాల్గవ్ దాడిని తీవ్రంగా ఖండించిన జువ్వాడి కృష్ణారావు

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



జమ్మూ కాశ్మీర్ లోని పహల్గావ్లో నిన్న పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపి పలువురిని చంపివేసిన సంఘటనను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు బుధవారం రోజున హైదరాబాదులో పత్రికల విలేకరులతో మాట్లాడుతూ దేశంలో సీమాంతర ఉగ్రవాదాన్ని తుద ముట్టించాల్సిన అవసరం ఉందని ఈ విపత్కర సమయంలో దేశ ప్రజలందరూ ఒక్కటై ఉగ్రవాదానికి వ్యతిరేకంగా బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని అన్నారు

# ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల




కోరుట్ల మండలం చిన్నమెట్టుపల్లి గ్రామంలో ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి బుధవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు అందరూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని,దళారులను నమ్మి మోస పోవద్దని అన్నారు,ఎలాంటి తరుగు లేకుండా ప్రభుత్వం వడ్ల కొనుగోలు నిర్వహిస్తుందని,రైతుని రాజుగా చేయాలనే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్, డైరెక్టర్ బొల్లె నర్సయ్య, గ్రామ అధ్యక్షులు ఆర్మూరి గంగాధర్,సీనియర్ నాయకులు ఎండీ రహీం, అనంత్ రెడ్డి, జై రెడ్డి,దొడ రంజిత్ రెడ్డి, ఏనుగు రాకేష్ రెడ్డి, అయిండ్ల గణేష్, తోట్ల మహేష్, ఎండీ అదీబ్, మహిళా సంఘం సభ్యులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# కెసిఆర్. బి ఆర్ ఎస్ రజోత్సవ. సభకు గులాబీ సైనికులు.

కామారెడ్డి /రామారెడ్డి. ప్రజాగొంతుక ప్రతినిధి. కరుణాకర్.

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామంలో కేసీఆర్ 25వ రజోత్సవ టిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలు సిద్ధమవుతున్నారు. గ్రామ అధ్యక్షులు గజ్జల శంకర్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్క టీఆర్ఎస్ కార్యకర్త మరియు నాయకులు అందరం కలిసి వరంగల్ లో జరిగే కెసిఆర్ సభకు అందరం హాజరు కావాలని కోరుతున్నాను

# ప్రభుత్వ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలో మెరిసిన ఆణిముత్యం

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల




కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో నిన్న విడుదల అయినటువంటి ఇంటర్మీడియట్ ఫలితాల్లో భాగంగా కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ జర్నలిస్ట్ మహమ్మద్ అబ్దుల్ ముసవీర్ కుమారుడు మహమ్మద్ ముసాయిబ్ 918/1000 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు.. ప్రభుత్వ మైనారిటీ పాఠశాల, కళాశాలలో ఐదవ తరగతి నుంచి విద్యను అభ్యసించి నిన్న విడుదలైనటువంటి ఫలితాల్లో మహమ్మద్ ముసాయిబ్ ప్రతిభ కనబరిచాడు.. చిన్నతనం నుండి ప్రభుత్వ పాఠశాల హైదరాబాద్ లోని సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ లో విద్యను అభ్యసించి ప్రైవేటు విద్యార్థులకు దీటుగా మార్కులు సాధించడం పట్ల తల్లి దండ్రులు మరియు కుటుంబ సభ్యులు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు...

# సమతుల్యమైన ఆహారంమే బిడ్డకు శ్రీ రామ రక్ష

ప్రజా గొంతుక న్యూస్ నర్మెట//మండలంలోని



కన్నమైన గూడెంలో మినీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పోషణ పక్వాడ పక్షం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సి డి పి ఓ రమాదేవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు స్త్రీమంతము ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన మరియు ఐదు సంవత్సరాలు పైబడిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మెడికల్ ఆఫీసర్ ఉదయ్ కిరణ్ స్పెషల్ ఆఫీసర్ సుకన్య హెల్త్ సూపర్వైజర్ భాగ్య పద్మ సెక్రటరీ అనిల్ రెడ్డి సూపర్వైజర్ సునీతా దేవి ఏఎన్ఎం అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు గర్భిణీలు తల్లులు పాల్గొన్నారు.

# దేవాలయాలు హిందుత్వ సంస్కృతి-సాంప్రదాయాలకు నిలయాలు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

చేగిరెడ్డి ఘనపూర్‌లో ఘనంగా శ్రీ కోట మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం పాల్గొన్న ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు జిల్లేడు చౌదరిగూడ, ఏప్రిల్ 23 (ప్రజా గొంతుక)



శంషాబాద్ నియోజకవర్గం పరిధిలోని చేగిరెడ్డి ఘనపూర్ గ్రామంలో శ్రీ కోట మైసమ్మ దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి హాజరై, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఘనంగా సన్మానించింది. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పిటిసి స్వరూప రాములు, తదితర నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయంలో సుప్రభాత సేవ, హోమములు, యంత్ర-విగ్రహ స్థాపన, పూర్ణాహుతి, వేదాశీర్వచన, తీర్థప్రసాద వితరణ, తదితర అనేక అనుసంధాన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. సాయంత్రం అమ్మవారికి బోనాల కార్యక్రమం కూడా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రకటించింది.ఈ సందర్భంగా నాగరకుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ దేవతా విగ్రహాల ప్రతిష్ఠాపన వలన ప్రజలలో భక్తి భావం పెరుగుతుంది. ఇది హిందుత్వ సాంస్కృతిక ఐక్యతకు ప్రతీక. భగవద్భక్తి ద్వారా మానవీయ విలువలు పెరుగుతాయి. శ్రీ కోట మైసమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో అభివృద్ధి సాధించాలనే మా ఆకాంక్ష" అని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, స్వరూప రాములు, వెంకటేశ్వర్ రెడ్డి, రామకృష్ణ, మాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి, బాబురావు, వజ్రలింగం, శివ, మోహన్ రెడ్డి, ఉపసర్పంచ్ రాములు, జగన్ మోహన్ రెడ్డి, బాల్ రాజు, మోతిలాల్, గొల్ల యాదయ్య, కుమార్, మల్లేష్, కుర్వ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల కాల్పుల వెనుక పాకిస్తాన్ కుట్ర

ఓం చౌరస్తాలో కొవ్వత్తుల ర్యాలీవిశ్వహిందూ పరిషత్ నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర శర్మ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

భారత పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిగిన ఘటనలో దాని వెనుక పాకిస్తాన్ హస్తము ఉందని విశ్వహిందూ పరిషత్ నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర శర్మ స్పష్టం చేశారు. పట్టణంలో బుధవారం రాత్రి కాశ్మీర్ లో ఉగ్ర దాడిని నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్, హిందూ సంఘల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఓం చౌరస్తా లో కోతుల ర్యాలీ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశ్వహిందూ పరిషత్ నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర శర్మ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాశ్మీర్ లో జరిగినటువంటి టెర్రరిస్ట్ దాడిలో దాదాపు 30 మంది యాత్రికులు మరణించడం చాలా బాధాకరం అని ఆయన అన్నారు. గత 5రోజుల క్రితమే పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ మునీర్ పాకిస్తాన్ ఓవర్సీస్ సమ్మెట్ స్టేట్ మెంట్ చూస్తే భారతదేశాన్ని ఏ విదంగా ఆస్థిరపర్చాలని కుట్ర కనబడుతుందన్నారు. హిందువులు, ముస్లింలు కలిసి ఉండలేరు అని పాకిస్తాన్ లో అన్న మాటలను ఈనాడు కాశ్మీర్ లో టెర్రరిస్ట్ దాడుల ద్వారా రుజువు చేయాలని చూస్తున్నారన్నారు. కాబట్టి భారతదేశ ప్రజలందరు ఖండించాల్సిన అవసరం వచ్చిందన్నారు. "బటేంగే తో కటేంగే" అనేది ఇవాలా నిజం అని యాత్రికులను ఏ మతం అని అడిగి మరి చంపడం ద్వారా హిందూ ముస్లింల మధ్య ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని కుట్ర కనబడుతుందన్నారు. కాబట్టి పాకిస్తాన్ లాంటి శక్తులు మన దేశాన్ని మతాల పేరు మీద విభజించాలని చూస్తే మన దేశంలో ఉన్న శత్రువులు కులాల పేరు మీద విభజించాలని చూస్తున్నారు కాబట్టి భారతీయులు గమనించాలని, దీనికి నిరసనగా,బెంగాల్ దాడులకు నిరసనగా అచ్చంపేట పట్టణంలో బుధవారం రాత్రి కొవ్వత్తుల ర్యాలీ కార్యక్రమం విశ్వహిందూ పరిషత్, హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు.కావున పార్టీలకు అతీతంగా, కుల మతాలకు అతీతంగా భారతీయులం అందరూ పాల్గొని ఘన నివాళులు అర్పించారన్నారు. ఈ కార్యక్రమంలో



# ఉగ్రవాదం నశించాలి పహాల్గాం ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

మాజీ ఎంపిటిసి శివ గౌడ్.ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 23 కొండమల్లేపల్లి.

జమ్మూ కాశ్మీర్ పహల్గంలో ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి నాయకుడు మాజీ ఎంపీటీసీ శివ గౌడ్ బీజేవైఎం నాయకుడు నెల్లికంటి గోపి అన్నారు. బుధవారం స్థానిక చౌరస్తాలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేసి ఉగ్రవాదం నశించాలి, దాడికి పాల్పడిన వారిని ఉరితీయాలని నినాదాలు చేశారు. ఇటువంటి నీచమైన చర్యలకు పాల్పడడం పాకిస్తానికే చెందుతుందని త్వరలో బుద్ధి చెబుతామని అన్నారు. దాడికి పాల్పడిన వారిని ఉరితీయాలని డిమాండ్ చేశారు . ఉగ్రముకల దాడిలో ఆశువులు బాసిన వారికి నివాళులు అర్పించారు. ముష్కరులు చంపే ముందు కూడా హిందువుల కాదా అని నిర్ధారణ చేసుకొని హిందువులనే చంపడం దుర్మార్గమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో 375 ఆర్టికల్ రద్దు చేసిన తర్వాత అందాల కాశ్మీరంలో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడిందని దీంతో టూరిజం కూడా పెరిగిందని అన్నారు. భారతదేశంలో అలజడి సృష్టించాలని ఇటువంటి నీచమైన ఉగ్రదాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాడికి మూల్యం చెల్లించుకోక తప్పదని వారన్నారు .ఈ కార్యక్రమంలో జాగటి మల్లేష్, కుంభం యాదగిరి, మలికంటి కిరణ్ ,గంట శ్రీనివాస్, అంజి నాయక్, చందు నాయక్ ,కూన భానుచందర్, జితేందర్, వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు.





# దేవలమ్మ నాగవరంలో బడిబాట కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్



బడిబాట కార్యక్రమం చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ ఎంఈఓ గురువారావు హాజరైనారు. స్కూల్ విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు గ్రామ ప్రధాన విడుదలకుండా బడిబాట ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఎంఈఓ గురువారావు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేరాలని వారి యొక్క తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ఇంటి ఇంటికి పోయి చదువుల యొక్క ప్రాముఖ్యత తెలియజేశారు. చదువును మించిన ధనము ఏదీ లేదని అన్నారు. చదువుకున్నట్లయితే పిల్లల భవిష్యత్తు గొప్పగా ఉంటుందని ఆయన అన్నారు. చదువు లేకపోతే జీవితంలో పిల్లలు అనేక రకాలుగా సమాజంలో చెడిపోవడం జరుగుతుందని అన్నారు. చదువు వలన గ్రామానికి మన మండలానికి రాష్ట్రానికి మంచి పేరు వస్తుందని, అక్షర జ్ఞానం వల్ల మనిషి మంచి జ్ఞానాన్ని పొందుతారని, గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివినటువంటి విద్యార్థిని విద్యార్థులు అందరూ దేవలమ్మ నాగవరం ప్రభుత్వ పాఠశాలలో చేర్పించవలసిందిగా తల్లిదండ్రులకు తెలియజేశారు. దేవలమ్మ నాగవరం పాఠశాలకు గొప్ప చరిత్ర ఉందని ఇక్కడి నుంచి చాలా మంది విద్యార్థులు గొప్ప గొప్ప వాళ్ళుగా ఎదిగి విదేశాలలో కూడా స్థిరపడినటువంటి వారు ఉన్నారని తెలియజేశారు. అటువంటి దేవలమ్మ నాగవరం గ్రామ పాఠశాలను దేవలమ్మ నాగవరం ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి దేవలమ్మ నాగవరం పాఠశాలను కాపాడవలసిందిగా కోరారు ఈ యొక్క పాఠశాలలో ఉపాధ్యాయులు విశాలమైన ప్రదేశం ఆటస్థలం ఎప్పటికప్పుడు విద్యార్థినీ విద్యార్థులను పర్యవేక్షణ అన్ని రకాలుగా ఉన్నటువంటి పాఠశాల దేవలమ్మ నాగవరం పాఠశాలని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో టీచర్లు శివజ్యోతి, గీతారాణి, ఉస్మాన్, అంజయ్య, శ్రీలత, నిర్మలరాణి, రేవతి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నా : ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

### సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపనలు

శేరిలింగంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 23 (ప్రజాగొంతుక) :

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తెలిపారు. మాదాపూర్, హఫీజ్‌పేట్ డివిజన్ లలో ఆయా కార్పొరేటర్లతో కలిసి సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు. హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ, మదినగూడా, మైత్రి నగర్ ఫేస్ 3, యూత్ కాలనీ, సాయి నగర్, జనప్రియ నగర్ ఫేస్ 1, ప్రజయ్ సిటీ కాలనీల లో రూ. 4 కోట్ల 22 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణము పనులకు కార్పొరేటర్ పూజిత గౌడ్ తో, అదేవిదంగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్, కృష్ణ నగర్, సైబర్ విలేజ్, వసంత సిటీ, సంకల్ప్, మాధవ నగర్, అయ్యప్ప సొసైటీ, ద్వారక నగర్, సాయి నగర్, చంద్రనాయక్ తండా, కావూరి హిల్స్, సాయి సైబర్ హిల్స్, , యశోద హాస్పిటల్ నుండి %న్యూ% పెట్రోల్ పంపు వరకు బుట్ట కన్వెన్షన్ నుండి %జచీ% తండా వరకు సర్వే ఆఫ్ ఇండియా, గుట్టల బేగం పెట్ కాలనీల లో రూ. 8 కోట్ల 32 లక్షల 20 వేల రూపాయల అంచనావ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ గాంధీ బుధవారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవకర్గంలో యూజీడీ పనులను పూర్తి చేసిన కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## ఘనంగా అమ్మవార్లకు బోనాలు


ప్రజా గొంతుక చేర్యాల ప్రతినిధి: కొమరవెల్లి మండలంలోని తపాస్ పల్లి గ్రామంలో ముదిరాజుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామ దేవతల పండుగల కార్యక్రమం బుధవారం ఘనంగా ప్రారంభం అయింది. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం పెద్దమ్మ తల్లితో పాటు పోచమ్మ తల్లి, ఎల్లమ్మ తల్లికి బోనాలను గ్రామస్తులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజు కుల సంఘ సభ్యులతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు. నేడు జరిగే మైసమ్మ తల్లి పండుగ కార్యక్రమంలో అందరూ పాల్గొని అమ్మవారుల కృపకు పాత్రులు కావాలని గ్రామస్తులు కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నూకల బాల్ రెడ్డి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ స్టేట్ కిసాన్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ కుమార్తె వివాహం బచ్చన్నపేట మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల తో కలిసి పాల్గొని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన జంటకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జిల్లా సందీప్, ఇజ్జగిరి రాములు ,మట్టి బాలరాజ్, దాచేపల్లి నర్సింగరావు, సూత్రపు రామకృష్ణ, ఇస్మాయిల్, నీల రమేష్, మ్యకల రమేష్ , జంగిడి సిద్ధులు, ఏళ్ల చంద్ర రెడ్డి, నిడిగొండ లక్ష్మీనారాయణ, దేవరకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ స్టేట్ కిసాన్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ కుమార్తె వివాహం బచ్చనపేట మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల తో కలిసి పాల్గొని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన జంటకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి ,సందెల వెంకటేష్, గంధ మల్ల కృష్ణయ్య, నర్మెట ఆంజనేయులు ,చంద్రమౌళి, సీమ సిద్దులు, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడికి పరామర్శ...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నాయకులను కంటికి రెప్పల కాపాడుకుంటుందని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి అన్నారు. జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, గోపాల్ నగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగభూషణం తండ్రి గత కొన్ని రోజుల క్రితం మృతి చెందడంతో వారింటికి గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్ ఆధ్వరంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి మనోధైర్యాన్ని నింపారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలియజేశారు ఈ సందర్భంగా జిల్లా సందీప్, ఇజ్జగిరి రాములు,మట్టి బాలరాజు, రామకృష్ణ, పర్వతం యాదగిరి ,పస్తం పోశయ్య,సిరిపాటి రామదాస్ , ఇస్మాయిల్, గంగరబోయిన ఐలయ్య జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం కట్కూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ కుమార్తె వివాహం బచ్చన్నపేట మండల కేంద్రంలో ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, జిల్లా సందీప్, ఇజ్జగిరి రాములు, మట్టి బాలరాజ్,వెంకట్ గౌడ్, నిమ్మకరుణాకర్రెడ్డి,ఇస్మాయిల్ ,చెరుకురి శ్రీనివాస్, గుర్రపు బాలరాజు, దిడిగా రమేష్, వంచ వెంకటరెడ్డి, నల్ల మహేందర్, జంగిటి సిద్ధులు, మ్యకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేసిన.. బిజెపి నాయకులు



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం కొలనూర్ గ్రామం లో బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి పిలుపు మేరకు బుధవారం మొన్నటి రోజు జమ్మూ %డ% కాశ్మీర్ లో హిందు పర్యాటకులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు విచక్షణ రహితంగా జరిపిన కాల్పులలో మృతి చెందిన వారికీ నివాళులు అర్పిస్తూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనలు, చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో కొలనూర్ మాజీ సర్పంచ్ ఎండీ తాజ్ ఉద్దీన్, పుల్ల సదయ్య, దాత రాకేష్ పటేల్, పృథ్వి రాజ్, గోపు మల్లరెడ్డి, కొంగరి అనిల్, కలకొండ సంపత్ రెడ్డి, పర్శ కృష్ణ, కొల్లూరి మధునయ్య, గిట్ల వేణు రెడ్డి, చినాలా సుమన్, మెరుగు రాజేశమ్, ఎలువక రాములు,తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



ప్రజా గొంతుక డెస్క్ జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం, పోచన్నపేట గ్రామంలో పలు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ, అండగా నిలుస్తున్న సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతుల రాములు యాదవ్ మరో కుటుంబానికి అండగా నిలిచారు. పోచన్నపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఇప్ప లక్ష్మి కుటుంబానికి ఆర్థిక సహాయం గా పోతుల రాములు యాదవ్ 5000 రూపాయలు అందజేయడం జరిగింది . అడగకుండానే ఇంటికి వచ్చి ఆర్థిక సహాయం అందించిన వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని ఆ కుటుంబ సభ్యులు తెలియజేశారు .వీరి వెంట బుడిగే రామచంద్రం,కో క్కలకొండబాబు వస్పరి నర్సింలు ,జూల కిష్టయ్య, మంత్రి సిద్దులు మామిడి ఐలయ్య శ్రీపతి అనిల్ లింగయ్య జూల అనిల్ జూల పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం



ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండలం కొంపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చొప్పదండి శాసనసభ్యులు శ్రీ మేడిపల్లి సత్యం ఈ కార్యక్రమంలో, పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ తోట్ల చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ మల్లేశ్వరి గౌడ్ , జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, ముత్యాల నరసింహారెడ్డి, గడిగొప్పుల రమేష్ ,కంచర్ల లక్ష్మణ చారి ,ముప్పరపు సాగర్ ,మ్యాక లక్ష్మణ్, మరాటి లక్ష్మీనారాయణ, ఎడుపెల్లి చంద్రయ్య, తూకుంట్ల నరసింహారెడ్డి ,గుర్రం వెంకన్న, హరినాథ్, రవీందర్ రెడ్డి, కరుణాకర్ ,బివి రమణ,దిండు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పలు సూచనలు అందించిన ఎస్సై దీకొండ రమేష్



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం కనగర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ హాజరై మాట్లాడుతూ,,విద్యార్థులు క్రమ శిక్షణ కలిగి ఉండాలి తల్లిదండ్రులను పెద్దలను మరియు ఉపాధ్యాయులను గౌరవించాలి. ఉపాధ్యాయులు చెప్పిన మాటలు వినాలని సూచించారు,విద్యార్థులు క్రమ శిక్షణ కలిగి చదువు మీద శ్రద్ధ పెట్టి లక్ష్యం దిశగా పయనించాలి మొబైల్ ఫోన్ ను మంచి పనులకు వాడాలి అని మొబైల్ ఫోన్ లో అశ్లీల వీడియోస్ చూడద్దు అని మొబైల్ ఫోన్ లో విద్య కి సంభందించి వీడియోస్ చూడాలి. సైబర్ నేరాల గురించి తగిన అవగాహన కలిగి ఉండాలి. మొబైల్ లో డబ్బులు వచ్చినట్టుగా చెప్పి గుర్తు తెలియని వ్యక్తులు మోసాలు చేస్తున్నారని అందుకు గాను 1930 నంబర్ కి ఫిర్యాదు చేయాలి. చిన్న పిల్లలు ఎవరైనా కూడా వాహనాలు నడపరాదు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి అవగాహన కల్పించారు.